విశాలాంధ్ర

ఏలూరు, పశ్చిమ గోదావరి
కాకినాడ, కోనసీమ
తూర్పుగోదావరి

ఆదివారం 23 మార్చి 2025 8 పేజీలు

పోలవరం ప్రభుత్వ బాధ్యత... నీటి కుంటలు రైతుల బాధ్యత

- పోలవరంతో మెట్ట ప్రాంతం సస్యశ్యామలం
- సేద్యపు నీటికుంటలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి
- మంత్రి కందుల దుర్గేష్
- ప్రతి నీటి బొట్టును ఒడిసి పట్టుకోవాలి కలెక్టర్ పి.ప్రశాంతి

విశాలాంధ్ర - రాజానగరం : పోలవరం నిర్మాణం ప్రభుత్వ బాధ్యతనీ, నీటి కుంటల నిర్మాణం రైతుల బాధ్యత అని ఏపీ పర్యాటక సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల లక్ష్మి దుర్గేష్ ప్రసాద్ అన్నారు. నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సారథ్యంలో జాతీయ ఉపాధి హామీ ఆధ్వర్యంలో,ఎంపిడివో జె.ఈ.ఝాన్సి రాణి అధ్యక్షతన మండలంలోని తోకాడ గ్రామంలో శనివారం జరిగిన పంట సంజీవిని ఫామ్ పాండ్స్ (నీటి కుంటలు) శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి దుర్గేష్, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, ఎమ్మెల్యే బలరామ కృష్ణ లతో కలిసి శంకుస్థాపన గావించారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మంత్రి మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు ప్రారంభోత్సవం జరిగినప్పుడు మెట్ట ప్రాంతాల్లో రైతులు సైతం మూడు పంటలు పండించుకోవచ్చని ఆశాభావం వ్యక్తంచేశారు. మెట్ట ప్రాంతాల్లో సాగు,త్రాగు నీటి సమస్యలు గతంలో అనేక సందర్భాల్లో చూసేవాళ్ళని,వాటిని నివృత్తి చెయ్యాలనీ రైతన్నలకు రక్షణగా నిలబడాలన్న సత్సంకల్పంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని రైతులకు అను సంధానం చేస్తూ సేద్యపు నీటి కుంటల నిర్మాణం కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మ కంగా చేపట్టారన్నారు. వీటిని రైతులందరూ సద్విని యోగం చేసుకోవాలనీ కోరారు. విశిష్ట అతిథిగా హాజరైన తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పంట కుంటలు, పంట ▶మిగతా 2లో..

23 నుంచి సీపీఐ ప్రచార జాతా

ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర-ఏలూరు: ఈనెల 23 నుంచి సీపీఐ ప్రచార జాత నిర్వహిస్తున్నట్లు సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. శనివారం పార్టీ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో జరిగిన విలేకరుల సమావేశంలో కృష్ణ చైతన్య మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సీపీఐ శత వార్షికోత్సవాలను జరుపుకుంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం,పాలకులు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రజలలోకి తీసుకు వెళ్లడానికి ఈనెల 23 ఆదివారం స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం నుండి 36 డివిజన్ భగత్ సింగ్ విగ్రహం వద్దకు ర్యాలీగా వెళ్లి భగత్ సింగ్ వర్ధంతిని జరిపి అనంతరం నగరంలో జాతా నిర్వహిస్తామని తెలిపారు. ఈ జాతాను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు, పార్టీ ▶మిగతా 2లో..

బీసీలకు ఆదరణ

కలెక్టరేట్‌లో ముఖాముఖి

విశాలాంధ్ర - కాకినాడ : జిల్లా వెనుకబడిన తరగతుల సహకార సంఘం ఆధ్వర్యంలో ఆదరణ-3 పథకంలో భాగంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని వెనకబడిన తరగతులలోని కులవృత్తి, చేతువృత్తిదారులతో శనివారం కలెక్టరేట్‌లో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి బి.సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ వీసీ, ఎండీ మల్లికార్జున, జిల్లా కలెక్టర్ షణ్మోహన్, శాసనమండలి సభ్యురాలు కర్రి పద్మశ్రీ, కాకినాడ పట్టణం, పెద్దాపురం శాసనసభ్యులు వనమాడి వెంకటేశ్వరరావు, నిమ్మకాయల చినరాజప్ప, బీసీ కార్పొరేషన్ జీఎం జీ భీమశంకర్ హాజరై కాకినాడ, తూర్పుగోదావరి జిల్లా, డా బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన కుల వృత్తులు, చేతివృత్తుల సంఘాల నాయకుల నుంచి అభిప్రాయాలు తెలుసు కున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ వెనుకబడిన తరగతుల సంక్షేమం కొరకు ఆదరణ-3 పథకం రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్నది అన్నారు. ఈ నేపథ్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని బీసీ వర్గాలలోని ఉన్న వివిధ కులవృత్తులు, చేతి వృత్తులు సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. వెనకబడిన తరగతులకు సంబంధించి అవసరమైన పనిముట్లు సాంకేతికతతో ఆధునిక టెక్నాలజీతో కూడిన పరికరాలను ఈ ఆదరణ-3 కార్యక్రమం కింద అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. బీసీ కార్పొరేషన్ వీసీ, ఎండీ మల్లికార్జున్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో అమలు చేయనున్న ఆదరణ-3 పథకం అమలుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చాలా స్పష్టతతో ఉన్నారన్నారు. వెనుకబడిన తరగతులలో గల కులవృత్తి, చేతివృత్తి పనిపై ఆధారపడి జీవిస్తున్న వారి జీవనస్థితిగతులను పెంచడం, ఆదాయ వనరులు పెంచే లక్ష్యంగా ఆదరణ కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ప్రారంభించి వారి వృత్తికి సంబంధించి ▶మిగతా 2లో..

కలుషితమవుతున్న తాగు, సాగునీరు

- ఇంజన్లతో పంట కాలవలోకి ఆక్వా చెరువుల నీరు
- పట్టించుకోని అధికారులు

విశాలాంధ్ర- ఉండి : ఉండి మెయిన్ పంట కాలవలోనికి ఆక్వా చెరువుల నీరు యథేచ్ఛగా ఇంజన్లతో తోడేస్తున్నారు. ఉండి మెయిన్ పంట కాలువ ఉండి మండలంలో సుమారు 19 గ్రామాలకు, కాళ్ల మండలంలోని మరికొన్ని గ్రామాలకు తాగు, సాగునీరుగా ఈ కాలువ నీటిని వినియోగిస్తారు. వేలాదిమంది ప్రజలకు, రైతులకు, తాగు ,సాగునీరుగా వినియోగించే పంట కాలువ లోనికి పసర్లు పట్టి, తేట్టు తేలిన, ఉప్పునీటిని ఇంజన్లతో గోరం తోట దగ్గర 165 జాతీయ పక్కన ఆక్వా చెరువు లోని నీటిని పంట కాలువ లోనికి ఇంజన్లతో తోడి వేయటంతో పలువురు బాటసారులు, ప్రజలు, నీరు కలుషితమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది ప్రజలు, రైతులు సాగు, తాగునీరుగా వినియోగించి మెయిన్ పంట కాలువ లోనికి పట్టపగలే నలుగురు చూస్తుండగా మంచినీరును కలుషితం చేయటంతో ఆక్వా రైతులు బరితెగించారని విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. కలుషిత నీటితో ప్రజలు అనారోగ్య పాలు అయ్యే పరిస్థితి ఉంటుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే కాల్వలో ప్లాస్టిక్ వ్యర్థాలు చెత్తాచెదారంతో కలుషితంకాగా గోరుచుట్టు పై రోకలి పోటు అనే చందంగా ఆక్వా చెరువులు ▶మిగతా 2లో

స్వచ్ఛాంధ్ర లక్ష్యసాధనలో భాగస్వాములు కావాలి

కలెక్టర్ చదలవాడ నాగరాణి

విశాలాంధ్ర -భీమవరం: స్వచ్ఛాంధ్ర లక్ష్యసాధనలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. శని వారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ చదలవాడ నాగరాణి, జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తో కలిసి స్వచ్ఛ ఆంధ్ర లక్ష్య సాధనలో భాగంగా తీసుకోవలసిన చర్యలపై జిల్లాలోని మున్సిపల్ కమిషనర్లు, మార్కెటింగ్ శాఖ ఏడి తో గూగుల్ మీట్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడ ప్లాస్టిక్ వాడుకూడ దని, రోడ్లపై చెత్త వేయకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో దేవాలయాల వద్ద పువ్వులు, పళ్ళు, ఇతర వ్యర్థ పదార్థాలు వంటి వేస్ట్ ఎక్కువగా ఉంటుందని దానిని రీసైక్లింగ్ చేసుకునే విధంగా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. కూరగాయలు మార్కెట్లు, హెూటల్స్, షాపింగ్ కాంప్లెక్స్‌లు, రెసిడెన్సీలు హాస్పిటల్స్ వద్ద వచ్చే వ్యర్థ పదార్థాలను స్థానికంగానే కంపోస్ట్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వ్యర్థ పదార్థాలతో పాటు కలిసి గాజు పెంకులు, ఇనుప వస్తువులు, బ్లేడ్లు వంటి హాని కలిగించే వస్తువులు ఉంటాయని వాటిని మూగ జీవాలు తిని చాలా బాధపడటం మనం చూస్తున్నామని ఇటువంటి సంఘటన చాలా బాధాకరమని జిల్లా కలెక్టర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నెల 15వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి తణుకు పట్టణం పర్యటించినప్పుడు ఐక్య నగర్ లో హౌసింగ్ కాలనీలో ఉన్న పార్క్ ను రూ.30 లక్షల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు దేవి సీ ఫుడ్స్ లిమిటెడ్ వారు ముందుకు రావడం జరిగిందన్నారు. గూగుల్ మీట్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

నేడు వయోజన విద్య అభ్యాసకులకు పరీక్షలు

విశాలాంధ్ర -గణపవరం: వయోజన విద్య ఉల్లాస్ అక్షరాస్యత ద్వారా శిక్షణ పొందిన నిరక్షరాసులకు అభ్యాసకులకు ఈనెల 23వ తేదీ ఆదివారం ఉదయం 10గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు నిర్వ హిస్తున్నట్లు గణపవరం ఏపిఎం ఎస్ ఎన్. అమీరున్నిసా శనివారం తెలిపారు. గణపవరం మండల సమాఖ్య ద్వాక్రా భవనంలో పరీక్ష నిర్వహణపై తీసుకోవలసిన జాగ్రత్తలు చర్యలపై కార్యక్రమం నిర్వహించారు. ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమంలో భాగంగా శిక్షణ పొందిన అభ్యాసకులు 200 మందికి మండలంలో 20 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ఏపిఎం తెలిపారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 10 గంటల నుండి ఐదు గంటల లోపు ఎప్పుడైనా వచ్చి పరీక్షలు వ్రాయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం, ద్వాక్రా సిసిలు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

మధుసూదనరాజు ఆకస్మిక మృతి బాధాకరం

విశాలాంధ్ర – పాలకోడేరు : పాలకోడేరు మండలం కుముదవల్లి గ్రామ టిడిపి అధ్యక్షులు సాగి మధుసూదనరాజు ఆకస్మిక మృతి చాలా బాధాకరమని ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ అన్నారు. శనివారం ఆయన మధుసూదన రాజు నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మధుసూదన్ రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పరితపిస్తూ పార్టీలకు అతీతంగా అందరికీ మంచి స్నేహితుడుగా ఉండే మధుసూదన్‌రాజు ఆకస్మిక మృతి తీవ్ర బాధాకరమని, ఆయన మృతి తెలుగుదేశం పార్టీకే కాకుండా తనకు కూడా వ్యక్తిగతంగా తీరని లోటు అన్నారు. పరామర్శించిన వారిలో గ్రామ సర్పంచ్ భూపతి రాజు వంశీకృష్ణంరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ, కదిదిండి పవన్, నీటి సంఘం ప్రాజెక్ట్ చైర్మన్ కునాదిరాజు మురళి రాజు, భూపతి రాజు రమేష్ రాజు, భూపతిరాజు శ్రీకృష్ణ భూపతి రాజు రవికుమార్ రాజు, భూపతి రాజు నాగేంద్ర వర్మ, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

24న కళాకారుల సంఘం సభ

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం 154వ నెలవారీ సభ కార్యక్రమం ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని గీతా మందిరంలో ఈ నెల 24వ తేదీ సోమవారం నిర్వహించనున్నట్లు అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి చింతకాయల వంశీకృష్ణ, కోశాధికారి మాస బాబూరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నందమూరి సర్పంచి శనగన వరలక్ష్మి, రాంబాబు దంపతులకు గౌరవ సత్కారం, సినీ, టీవీ, నాటక రంగ హాస్యనటుడు జబర్దస్త్ అప్పారావు కు కళా పురస్కారం, స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పర్యవేక్షకుడు దొంతల విజయకుమార్ కు ఉద్యోగ సేవా పురస్కారం అందజేయనున్నట్లు వివరించారు. రెండు శస్త్ర చికిత్సలు చేయగా అనారోగ్యం, పేదరికంతో ఇబ్బంది పడుతున్న రంగస్థల నటి జి. నాగమణికి ఆర్థిక సత్కారం చేస్తున్నారు. శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్, తెలుగుదేశం నియోజకవర్గ ఇన్చార్జి వలవల బాబ్జి ముఖ్య అతిథులుగా పాల్గొంటారు. జబర్దస్త్ అప్పారావు బృందం హాస్యవల్లరి, స్థానిక కళాకారులు సంగీత విభావరి నిర్వహిస్తారు.

అగ్నిప్రమాదంలో పొగాకు బేరన్లు దగ్ధం

విశాలాంధ్ర-జీలుగుమిల్లి : జీలుగుమిల్లిలో రెండు వర్జీనియా పొగాకు బేరన్లు శుక్రవారం రాత్రి అగ్ని ప్రమాదంలో దగ్ధం అయ్యాయి. గ్రామానికి చెందిన వంటిపల్లి సౌజన్య బేరన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 18134143, ఒంటిపల్లి అవినాష్ కు చెందిన పొగాకు బేరన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 18134142 ప్రమాదంలో పూర్తిగా కాలి బూడిద అయ్యాయి. ఈ ప్రమాదంలో సుమారు రెండు బేరన్లు రూ. 8.00 లక్షల ఆస్తి నష్టం వాటిల్లిందని బాధిత రైతులు వాపోయారు. బ్యారన్లు లతోపాటు, బాదులు, ట్రస్సులు, పొయ్యి సామాగ్రి పొగాకు పూర్తిగా కాలి బూడిదయ్యాయి. ప్రభుత్వం, పొగాకు బోర్డు స్పందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

సాగునీరు (1వ పేజీ తరువాయి)

నీరును పంట కాల్వలోనికి తోడేయటం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ తాగు, సాగు నీరు కలుషితం కాకుండా అనేక చర్యలు చేపడుతున్నప్పటికీ అంగబలం ఆర్థిక బలంతో కొందరు ఆక్వా రైతులు మాత్రం అవేమీ తమకు పట్టనట్లు ప్రజలు ఎలా పోతే మనకేంటని ఆక్వా చెరువులోని నీరు మెయిన్ పంట కాలవలోనికి తోడేస్తున్నారు. మరోపక్క ఇంత ఘోరం జరుగుతున్నా ఇరిగేషన్ అధికారులు కానీ లస్కర్లు గాని గ్రామపంచాయతీ అధికారులు కానీ సిబ్బంది గాని మండల పరిషత్ అధికారులు కానీ అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో పలు విమర్శలు మండలంలో సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

ఇప్పటికైనా అధికారులు స్పందించి వేలాది మంది ప్రజలు వందలాదిమంది రైతులు తాగు, సాగునీరుగా వినియోగించే ఉండి మెయిన్ పంట కాలవలోనికి ఆక్వా చెరువుల నీరు తోడుతున్న యజమానులపై తగిన చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు, రైతులు, ప్రజాసంఘాల నాయకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఆదరణ (1వ పేజీ తరువాయి)

మారిన స్థితిగతులు, కాలానుగుణంగా జరిగిన మార్పులను దృష్టిలో ఉంచుకొని నాణ్యతతో కూడిన అధునాతన పరికరాలను వ్యక్తిగతంగా, గ్రూపులకు పంపిణీ చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ వెనకబడిన తరగతుల సంక్షేమం కొరకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఆదరణ-3 పథకం కింద వివిధ వృత్తులపై ఆధారపడి పనిచేస్తున్న వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో అభిప్రాయాలు తెలియజేయలేని వివిధ సంఘాల నాయకులు తమకు అవసరమైన పనిముట్ల వివరాలను రాతపూర్వకంగా తనకు లేదా బీసీ కార్పొరేషన్ కార్యాలయంలో అందజేయవచ్చునని ఆయన తెలిపారు. యాదవ, షేక్, శెట్టిబలిజ, గౌడ, అగ్నికుల క్షత్రియ, రజక, వడ్డెర, విశ్వబ్రాహ్మణ, పద్మశాలి, నాయి బ్రాహ్మణ, కుమ్మరి శాలివాహన, తెలుకుల, మేదర కులాలకు చెందిన..పశువులు, గొర్రెలు, మేకల పెంపకం దారులు, కల్లు గీత పనివారు, చేపలు పట్టేవారు, చేనేత, బంగారు ఆభరణాలు తయారీ, కమ్మర, వడ్రంగి, శిల్పులు, వడ్డెర, ఉప్పర, రజకులు, కుమ్మరులు తదితర చేతి వృత్తుల సంఘాల నాయకులు, ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేయనున్న ఆదరణ-పథకం కింద ఎటువంటి పనిముట్లు అందజేస్తే తమకు ఉపయోగకరంగా ఉంటుందో తమ అభిప్రాయాలను ప్రధాన కార్యదర్శి బి సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ, ఎండీ మల్లికార్జునల సమక్షంలో తెలియజేశారు.

జాతా (1వ పేజీ తరువాయి)

ఏలూరు జిల్లా ఇన్‌చార్జి అక్కినేని వనజ ప్రారంభిస్తారని తెలిపారు. జిల్లాలో అన్ని మండలాలలో జాతా సందర్భంగా సభలు నిర్వహించి పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడతామన్నారు. పోలవరం ప్రాజెక్టు సత్వర నిర్మాణం, నిర్వాసితులకు పరిహారం చెల్లింపు, పోడు భూములకు పట్టాలు,అటవీ బంజరు భూముల పంపిణీ, విద్యారంగ సమస్యలతో పాటు అనేక విషయాలు ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అలవిగాని హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. సీపీఐ ఏలూరు ఏరియా సమితి కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ సీపీఐ నిర్వహిస్తున్న ఈ జాతా ద్వారా ప్రజల పట్ల ప్రభుత్వం అవలం బిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ప్రజలకు అవగాహన కల్పించి ప్రజా సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తులో సీపీఐ నిర్వహించే పోరాటాలలో భాగస్వాములు అయ్యేలా సీపీఐ చైతన్యవంతం చేస్తుందన్నారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు బండి వెంకటేశ్వర రావు మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయ కుండా పోరాడిన భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా ఈ జాతాను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.భారత దేశ ఐక్యతకు,దేశ సమగ్రత పరిరక్షణకు, రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఏప్రిల్ 14 వరకు ఈ జాత కొనసాగుతుందన్నారు. జిల్లాలో 200కు పైగావన సంరక్షణ సమితులు ఉన్నాయని 90 వేల ఎకరాలు పేదల సాగులో ఉన్నాయని వీటికి పట్టాలు పంపిణీ కోసం సీపీఐ పోరాడుతుం దన్నారు.పేదలకు ఇళ్ల స్థలాలు,టిడ్కో ఇళ్ల పంపిణీ, తదితర సమస్యల పరిష్కారం, ప్రజలను చైతన్య పరచడానికి సిపిఐ జాతా నిర్వహిస్తుం దన్నారు.ఈ విలేకరుల సమావేశంలో ఏఐటీయూసీ ఏలూరు జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస్ డాంగే, సిపిఐ ఏలూరు ఏరియా సహాయ కార్యదర్శి కురెళ్ళ వరప్రసాద్ పాల్గొన్నారు.

బాధ్యత (1వ పేజీ తరువాయి)

సంజీవిని పనులను రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో నేడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించారన్నారు.నీరు ఎక్కడ సమృద్ధిగా ఉంటుందో అక్కడ పశువులు యొక్క జీవన విధానం మెరుగ్గా ఉంటుందన్నారు. తద్వారా పంటలు బాగా పండటంతో భూమి విలువ పెరుగుతుందన్నారు. మరో అతిథిగా విచ్చేసిన రాజానగరం నియోజకవర్గ శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమమే లక్ష్యంగా నీటి లభ్యతను చేకూర్చే విధంగా పంట సంజీవని ఇంకుడు గుంటల కార్యక్రమాన్ని చేపట్టిందని ఈ కార్యక్రమాన్ని ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

అర్హులైన లబ్ధిదారులకు చెక్కు మంజూరు

మండలంలోని తొకాడ గ్రామానికి చెందిన ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తికి తొలి గృహనిర్మాణ అదనపు లోన్ మంజూరు అయ్యింది. ఈ సందర్భంగా ఇందుకు సంబంధించి చెక్ ను ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ, జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతితో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు డైరెక్టర్ ఏ. నాగ మహేశ్వరరావు, ఏపిడి రామ ప్రసాద్,తహశీల్దార్ జి.ఏ.ఎల్.సత్యవతి దేవి, సీడీపీవో టి.నాగమణి,మండల వ్యవసాయ శాఖాధికారి షేక్ ఇమామి ఖాసిం, ఎంఈవోలు రామన్న దొర,జ్యోతి ప్రసాద్, ఇంచార్జ్ ఏపిఎం వెంకటేశ్వరరావు, వివిధ శాఖల మండల అధికారులు, నియోజకవర్గ బిజెపి అధ్యక్షులు నిరుకొండ వీరన్న చౌదరి, జనసేన నా సేన నా వంతు కోఆర్డినేటర్ బత్తుల వెంకట లక్ష్మీ, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై మహిళలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-తాడేపల్లిగూడెం: క్యాన్సర్ పై మహిళలు అప్రమత్తంగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు (ఏలూరు) డాక్టర్ బి.సింధు సూచించారు. ఏపీ నిట్‌లోని మహిళలకు బ్రెస్ట్ క్యాన్సర్ పై శనివారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథి డాక్టర్ సింధు మాట్లాడుతూ క్యాన్సర్ లో ఎన్నో రకాలున్నాయని, వాటిలో మహిళలను అంతులేని భయానికి గురి చేస్తుంది బ్రెస్ట్ క్యాన్సర్ అని చెప్పారు. ఈ బ్రెస్ట్ క్యాన్సర్ మహిళలకే కాకుండా మగ వారికి కూడా వస్తుందన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా వచ్చే ఈ క్యాన్సర్ మహమ్మారిని మొదటి దశలోనే గుర్తిస్తే ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చని వివరించారు. ఏపీ నిట్ వైద్యాధికారి డాక్టర్ ధర్మతేజ మాట్లాడుతూ క్యాన్సర్ రకాలు, క్యాన్సర్ రావడానికి గల కారణాలు, వాటి లక్షణాలు, ఆధునిక చికిత్సా విధానాల గురించి వివరించారు. మహిళల సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం సింధును ఆచార్యులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డీన్ స్టూడెంట్స్ వెల్ఫేర్ డాక్టర్ హిమ బిందు, అసోసియేట్ డీన్ డాక్టర్ రాజేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సిబ్బంది సమన్వయంతో పనిచేయాలి

విశాలాంధ్ర – కొయ్యలగూడెం :ప్రకృతి వ్యవసాయ శాఖ మండల సమాఖ్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని జిల్లా వ్యవసాయ శాఖ ఏడిపి బుజ్జిబాబు, ఏడిపిఎం వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద శని వారం కొయ్యలగూడెం, జంగారెడ్డిగూడెం మండలాల ప్రకృతి వ్యవసాయ శాఖ రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ఖరీఫ్ కార్యాచరణ ప్రణాళిక 2025 పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బుజ్జిబాబు మాట్లాడుతూ ఎరువులు, పురుగు మందులు వాడకం లేకుండా, ఖర్చులేని విధానం ద్వారా ప్రకృతి సిద్ధ వనరులతో ఈ వ్యవసాయం సాగు చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులకు ప్రకృతి వ్యవసాయానికి తోడ్పడేలా సహకారం అందించాలని వివో ఏలకు తెలిపారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, ఏపిఎం, సీసీలు, తదితరులు పాల్గొన్నారు.

సేద్యపు నీటి కుంటల వల్ల ప్రయోజనం

విశాలాంధ్ర-లింగపాలెం: ఉపాధి పథకంలో సేద్యపు నీటి కుంటల వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం ఉందని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. ధర్మాజీగూడెంలో సేద్యపు నీటి కుంట తవ్వక పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా పథకాలను ప్రవేశపెడుతుందని వివరించారు.మెట్ట ప్రాంతంలో నీటి వినియోగం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. పొదుపుగా నీటిని వినియోగించుకోవాలని భూగర్భ జలాలను పెంచుకోవడానికి ప్రయత్నించా లని అన్నారు. ఉపాధి పథకంలో తవ్వే సేద్యపు నీటి కుంటల వల్ల భూగర్భ జలాలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధి పథకం ఏపీవో వరలక్ష్మి, ఎంపీడీవో వాణి, తహసిల్దార్ ప్రసాద్,వివిధ శాఖల అధికారులు ఉద్యోగులు,టిడిపి నాయకులు మండల టిడిపి అధ్యక్షులు గరిమెళ్ళ చలపతి, గారపాటి నాగ బుద్ధ వరప్రసాద్ (బుజ్జియ్య), నీటి సంఘం అధ్యక్షులు మోరంపూడి ప్రసాద్ పాతూరి.స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఏలూరు జిల్లా నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామస్తులు (లేటు) మొహమ్మద్ ఖాన్ గారి భార్య రహీమున్నిసా బేగం పైన తెలిపిన గ్రామంలో నివసిస్తూ ఉన్నాను. గణపవరం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం నందు రిజిస్ట్రేషన్ కాబడిన ఒరిజినల్ దస్తావేజులు నెం.2323/2007 రెండు దస్తావేజులు రిజిస్ట్రేషన్ కాబడినవి ది.20-01-2025 తేదీన క్రొవ్విడి మా ఇంటి వద్ద నుండి భువనపల్లి సెంటర్ నందు జిరాక్స్ తీయించుకుంటానికి మోటార్ సైకిల్ పై రెండు దస్తావేజులు ఒక కవర్లో పెట్టుకుని వెలుచుండగా మార్గమధ్యంలో పడిపోయాయి. ఎవరికైనా దొరికితే వారు నాకు సమాచారం ఇవ్వవలెను. వారికి తగిన పారితోషకం ఇవ్వబడును.

రహీమున్నిసా బేగం, సెల్ :9133266646

పరిశ్రమలస్థాపన, ఉపాధి కల్పనే లక్ష్యం

ఎంపీ మహేష్

విశాలాంధ్ర ప్రతినిధి- ఏలూరు : జిల్లాను అభివృద్ధి బాటలో నడిపించేందుకు పరిశ్రమల స్థాపనతో పాటు, యువతకు ఉపాధి అవకాశాలు కల్పనే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ చైర్మన్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలోని కొల్లేరు ప్రజల సమస్యల పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నట్లు వివరించారు. జిల్లాలో పరిశ్రమల్లో ఉన్న సిఎస్ఆర్ నిధులు సద్వినియోగం చేయడానికి అన్ని చర్యలు తీసు కున్నట్లు వివరిం చారు. శనివారం ఏలూరులోని కలెక్టరేట్

కాంపౌండ్‌లో గల గోదావరి సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ సమావేశం అనంతరం విలేకరుల సమావేశంలో ఎంపీ మహేష్ కుమార్ మాట్లాడారు. ఏలూరు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు ఒక ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. ఇందుకోసం అధికారులు, ప్రజా ప్రతినిధులను సమన్వయ పరచుకుంటూ అవసరమైన చోట సదుపాయాల కల్పన కోసం నివేదికలు సిద్ధం చేసి ఆచరణలో పెడుతున్నట్లు వివరించారు. పరిశ్రమల స్థాపన ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకా శాలు కల్పించాలన్నదే తమ సంకల్పమని, ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ముందుకు సాగుతున్నట్లు వివరించారు. ఈ సమావేశంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్, జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి, జెసి ధాత్రి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శ్రీవాసవిలో ముగిసిన మూడు రోజుల టెక్ యుఫోరియా 2కె25

విశాలాంధ్ర -తాడేపల్లిగూడెం: శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో గత మూడు రోజులుగా జరుగుతున్న సాంకేతికోత్సవం టెక్ యుఫోరియా 2కె25 శనివారంతో ముగి సింది. శ్రీవాసవి కళాశాలతో పాటు ఇతర కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థుల ఉల్లాసభరితమైన నృత్యాలతో అద్భుత ప్రదర్శనలతో అందరినీ అలరిం చారు. విద్యా ర్థులు ప్రదర్శించిన శాస్త్రీయ, పాశ్చాత్య, జానపద నృత్యాలు విద్యార్థు లను ఉత్సాహపరి చాయి. వివిధ ఇంజ నీరింగు విభాగాలలో నిర్వహించిన హాక్ విత్ పైథాన్,డిజైన్

విత్ హెచ్ డివిఎల్,సర్క్యూట్ డీ బగ్గింగ్, బ్రెయిన్ స్టార్మింగ్ క్విజ్, ఇన్నోఎక్స్ ప్రాజెక్ట్ ఎగ్జిబిషన్, టెక్ సిని మానియా,ఐడియా ప్రింట్,మెమరీ మారథాన్, గ్లిచ్ హంట్ 2.0,బేటిల్ ఆఫ్ మైండ్స్ తదితర అంశాలలో విద్యార్థులు పోటీలు పడి మరీ తమలోని సృజనాత్మకతను ప్రదర్శించారు.టెక్నాలజీని ఉపయోగించి వాహన వేగాన్ని ఆటోమేటిక్‌గా నియంత్రించ గలిగేలా రూపొందించిన ఆటోమేటిక్ వెహికల్ స్పీడ్ లిమిట్ కంట్రోల్ యూజింగ్ ఆర్ఎఫ్ఐడి అనే ప్రాజెక్టుకు మొదటి బహుమతి లభించగా సోలార్ పవర్ ద్వారా ఇండక్టివ్ పవర్ ట్రాన్స్ఫర్ చేసి సెల్ ఫోన్ లను వైర్ లెస్ చార్జింగ్ చేసుకునే విధంగా రూపొందించిన వైర్ లెస్ ఛార్జింగ్ త్రూ సోలార్ పవర్ ఇండక్టీవ్ ట్రాన్స్ఫర్ అనే ప్రాజెక్టుకు రెండవ స్థానంలో నిలిచింది. కళాశాల పూర్వ విద్యార్థి,ప్రముఖ యూట్యూబ్, నటుడు రవితేజ సాయి,ఇండియన్ ఐడల్ సింగర్ పోటీలలో విజేతగా నిలిచి గాయకునిగా రాణిస్తున్న తాడేపల్లిగూడెం వాసి నజీరుద్దీన్ లు అతిథులుగా విచ్చేసి విద్యార్థులతో ఆడి పాడి అలరించారు.చివరగా శనివారం సాయంత్రం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల పాలక వర్గ అధ్యక్ష, కార్యదర్శులు గ్రంధి సత్య నారాయణ,సుబ్బారావు మాట్లాడుతూ విద్యార్థులలో దాగిన ప్రతిభ పాటవాలు, సృజనాత్మకతను ప్రదర్శించడానికి ఇలాంటి టెక్ ఫెస్ట్ లు వేదికగా నిలుస్తాయన్నారు. మూడు రోజుల పాటు నిర్వహించిన పోటీలలో ప్రధమ, ద్వితీయ స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులతో పాటు ట్రోఫీ,ప్రశంసా పత్రాలను అందించారు. కళాశాల పాలక వర్గ కోశాధికారి బాల కాశయ్య, సంయుక్త కార్యదర్శి పాబోలు వెంకటేశ్వర రావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, టెక్ ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ రాంబాబు విద్యార్థులు పాల్గొన్నారు.

కలిదిండి భీమరాజు ఆశయసాధనకు కృషి చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు

విశాలాంధ్ర -తణుకు: కార్మిక హక్కుల సాధనకు వారి అభ్యున్నతికి జీవితాంతం కృషి చేసిన గొప్ప కార్మికోద్యమ నేత కలిదిండి భీమరాజు ఆశయ సాధనకు కృషి చేయాలని ఎఐటియుసి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు కోనాల భీమారావు కోరారు. కార్మికోద్యమ నేత కలిదిండి భీమరాజు 8వ వర్థంతి సందర్భంగా శనివారం తణుకు అక్కమాంబ టెక్స్ టైల్స్ కార్మిక సంఘ కార్యాలయం వద్ద భీమరాజు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమారావు మాట్లాడుతూ ఐదు దశాబ్దాలకు ముందే ఎలాంటి హక్కులు లేకుండా కనీసవేతనాలకు సైతం నోచుకోని కార్మికులను సంఘటిత పరచి సంఘాలు నిర్మించి కార్మికోద్యమాలు, పోరాటాలు సాగించి కార్మిక హక్కులను సాధించి వారి ఉన్నతికి ఎనలేని కృషి చేశారన్నారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జాల్లాకు ఎఐటియుసి ప్రధమ అధ్యక్షులుగా భీమరాజు పనిచేశారన్నారు. తణుకులో అక్కమాంబ టెక్స్ టైల్స్, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్, రైస్ మిల్లు కార్మికుల, ఏపీ సీడ్స్,మోటార్ వర్కర్స్, సామిల్లు

వర్కర్స్, రిక్షా కార్మికుల ఇంకా అనేక ఫ్యాక్టరీ లలో పనిచేసే కార్మికులను సమీకరించి కార్మిక సంఘాలు నిర్మించి ఎన్నో కార్మికోద్యమాలు, పోరాటాలు నిర్వహించి కార్మిక హక్కులు, కనీసవేత నాలు సాధించారన్నారు.నీతి, నిజాయితీతో యాజమాన్యాలతో రాజీ లేని పోరాటాలు సాగించి కార్మిక అభ్యు న్నతే ధ్యేయంగా పనిచేశారని నివాళులర్పించారు. స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ఆఫ్ అక్క మాంబ టెక్స్‌టైల్స్ కార్యదర్శి వి.అనంత విక్రమరావు, సత్యనారాయణ స్పిన్నింగ్ మిల్స్ ఉపాధ్యక్షుడు సుంకవల్లి శ్రీరామారావు, దేవ పెద్దిరాజు, చిలుకూరి వెంకటేశ్వరరావు,గోపాలం, కడలి వెంకటేశ్వరరావు, నరశింహారావు,డి.శ్రీనివాస్, మాణిక్యాలరావు,దాసరి మణికంఠ తదితరులు నివాళులర్పించారు.

అక్రమంగా మట్టి తరలిస్తే సీజ్ చేయండి

ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

విశాలాంధ్ర- కైకలూరు: మట్టిని అక్రమంగా వాహనా లలో తరలిస్తే తక్షణం సీజ్ చేయాలని కైకలూరు శాసనసభ్యులు అధికారులను ఆదేశించారు. కైకలూరు ట్రావెల్స్ బంగ్లాలో శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు డాక్టర్ కామినేని శ్రీనివాస్, ఏలూరు ఆర్డీవో అచ్యుత అంబరీష్, రెవెన్యూ అధికారులతో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈ సందర్భంగా కామినేని మాట్లాడుతు నియోజకవర్గంలో నియోజకవర్గంలో టిప్పర్లతో మట్టి తోలితే వాహనాలను తక్షణం సీజ్ చేసేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు.జీవనోపాధి కోసం ట్రాక్టర్లతోనే మట్టి రవాణా చెయ్యాలని అది నియోజకవర్గం దాటకూడదన్నారు.ఈ విషయంలో నా కుటుంబ సభ్యుల నైనా ఉపేక్షించనని తెలిపారు.నియోజకవర్గ ప్రజలకు తప్ప బయటకి వెళ్ళటానికి వీలులేదని, అవసరమైతే నియోజకవర్గ సరిహద్దుల వద్ద చెకపోస్ట్ లు ఏర్పాటు చేస్తామన్నారు. నియోజకవర్గంలో ఎక్కడైనా గోవులు కనిపిస్తే గోశాలలకి తరలిస్తామని, ఒక్కసారి గోశాలకి వెళ్తే ఇక ఆ ఆవులపై పూర్తి హక్కు ప్రభుత్వాన్నిదే అని,వాటి యజమానులకు ఎలాంటి హక్కు ఉండదన్నారు. కొల్లేరు సమస్యపై మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం కొల్లేరు సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టిందని, త్వరలోనే సమస్య పరిష్కారం అవ్వుతుందని, సుప్రీం కోర్టులో కూడా ఈ సమస్య పై కేసు నడుస్తుందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారన్నారు.పర్యావరణాన్ని కాపాడుకుంటూ స్థానిక ప్రజలు జీవనం సాగించాలన్నారు.ఈ సమావేశంలో మాజీ శాసనమండలి సభ్యులు కమ్మిలి విఠల్ రావు,తెదేపా నియోజకవర్గ కన్వీనర్ వీరమళ్ళు నరసింహారావు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి మండలమంటే చులకనెందుకు?

విశాలాంధ్ర - చాట్రాయి : వెలుగు పథకంలో అవినీతికి మరో రూపంగా మారిన అధికారి చాట్రాయి మండలాన్ని చెత్త మండలం అంటూ .....అలగా జనం అంటూ... పదే పదే దూషిస్తున్నట్లు తెలుస్తోంది. ఆంధ్రా- తెలంగాణా సరిహద్దు ప్రాంతంలో పూర్వం రోజులలో కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలకు సరిహద్దున మారు మూల ప్రాంతంలో ఉన్న చాట్రాయి మండలానికి చారిత్రాత్మకమైన గౌరవం, గుర్తింపు ఉంది. జమీందారీ వ్యతిరేక ఉద్యమం, రైతాంగ ఉద్యమం, వ్యవసాయ కూలీల ఉద్యమంలో పాత తిరువూరు తాలూకాలో ప్రత్యేకమైన చరిత్ర కలిగి ఉంది. ప్రస్తుతం18 గ్రామపంచా యతీల్లో 1400 గ్రూపులలో సుమారు 15వేలమంది మహిళలు స్వయం సహా యక సంఘాలలో సభ్యులుగా ఉన్నారు. 2017 నుండి 2020 వరకు నాలుగు గ్రామాలలో ఒక అధికారి మొక్కల పెంపకా నికి వచ్చిన డబ్బులను కూలీలకు ఇవ్వకుండా వ్యక్తిగత ఖాతాలో వేసుకుని సామాజిక తనిఖీలో అడ్డంగా దొరికిపోయినా ఈనాటికి లక్షలాది రూపాయలు తిరిగి చెల్లించలేదని వినికిడి. అదే అధికారి మరల చాట్రాయి మండలానికి వచ్చి మండల స్థాయిలో పెత్తనం కోసం దొడ్డిదారిన ప్రయత్నాలు చేసుకుని మహిళా

దినోత్సవం రోజునే మహిళలను దూషిస్తూ చాట్రాయి మండలం చెత్త మండలం అని అలాగా జనమని ఎన్నటికీ మారారంటూ మాట్లాడు తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆ అధికారితో ఇబ్బందులు పడలేక మండలంలోని వారందరూ సదరు అధికారి నుంచి విముక్తి కల్పించాలని టీడీపీ నాయకులను వ్యక్తిగతంగా కలిసినట్లు తెలుస్తోంది.

నేతన్నలకు ఉచిత విద్యుత్ హర్షణీయం

చేతి వృత్తుదారుల సంఘం పశ్చిమగోదావరి జిల్లా నాయకులు ఎం.సీతారాం ప్రసాద్

విశాలాంధ్ర -భీమవరం: నేతన్నకు 200 యూనిట్లు, పవర్ లూమ్సుకు 500 యూనిట్లు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం పట్ల చేతి వృత్తుదారుల సంఘం పశ్చిమగోదావరి జిల్లా నాయకులు ఎం.సీతారాం ప్రసాద్ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. శనివారం ఆయన భీమవరంలో ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ చేనేత కార్మికులకు వర్క్ షెడ్లు ప్రభుత్వం నిర్మించి ఇవ్వాలని, ఐదు లక్షలు రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికులకు బ్యాంకుల్లో వ్యక్తిగత పూచికత్తుతో 5 లక్షల రూపాయలు వరకు సబ్సిడీతో కూడిన రుణాలు ఇవ్వాలని, వీవర్స్ చేనేత సొసైటీలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ఆయన కోరారు. చేనేత కార్మికులకు సిల్క్ రాయితీని టిడిపి ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చేవారని దానిని తిరిగి పునరుద్ధరించాలని, చేనేత కార్మికులకు బడ్జెట్లో 2000 రూపాయలు నిధులు కూడా కేటాయించి చేనేత వృత్తిని ఆదుకోవాలని సీతారాం ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

అక్రమ మద్యం అమ్ముతున్న మహిళ అరెస్ట్

విశాలాంధ్ర -భీమవరం టౌన్: భీమవరం మండల పరిధి,లోసరి గ్రామంలో అక్రమగా మద్యం అమ్ముతున్న కుక్కల ఇందిరను అరెస్టు చేసి ఆమె వద్ద నుండి ఏడు మద్యం బాటిళ్లు స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ బలరామరాజు తెలిపారు. ఎక్కడైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తుంటే 94409024398 సెల్ నెంబర్ కి సమాచారం అందించాలని ఆయన తెలిపారు, ఈ దాడుల్లో ఎస్సై వివి ఎన్ ఉమామహేశ్వరరావు, పి. సునీల్ కుమార్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

బొర్రంపాలెంలో ప్రభుత్వాసుపత్రిని నిర్మించాలని ఎంఎల్ఏకు వినతి

విశాలాంధ్ర-టి నరసాపురం: బొర్రంపాలెంలో నిర్మాణదశలో నిలిచిపోయిన ప్రభుత్వ ఆసుపత్రి భవనాన్ని పూర్తి చేయాలని గ్రామానికి చెందిన సామాజిక వేత్త గుండె పాండు రంగ పోలవరం శాసన సభ్యులు చిర్రి బాలరాజుకు వినతిపత్రం అంద జేశారు. మండలంలో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థల పరిశీలనకు వచ్చిన ఎంఎల్ఏ బాలరాజును కలిసి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 6 పడకల ఆసుపత్రి నిర్మాణానికి అప్పటి కలెక్టర్ రేవు ముత్యలరావు ఆదేశాలతో రూ.1.49 కోట్ల తో పనులు మొదలుపెట్టి సంవత్సరాలు గడుస్తున్నా నేటికీ అసంపూర్తిగానే ఉందని ఆయన తెలిపారు. సచివాలయం -1 , సాయి నగర్ వాటర్ ట్యాంక్ వద్ద ఆక్రమణలు తొలగించా లని, జివన్నార్ మెట్ట పై జగనన్న హౌసింగ్ లేఔట్ ను రద్దు చేసి, అనువైన ప్రదేశంలో ఇవ్వాలని ఆయన కోరారు. వీరభద్రవరం వెళ్ళే దారిలో ఉన్న జగనన్న కాలనీలో ఇంటింటికి జెజెఎం ద్వారా పైపు లైన్ వేయించాలని,కొత్తపేట నుండి జగనన్న కాలనీకి మధ్యలో 4విద్యుత్ స్థంభాలకు విద్యుత్ లైట్లు ఏర్పాటుకు కేబుల్ ను ఏర్పాటు చేసేలా చూడాలని, పాత ఎస్సీ పేటలో కమ్యూనిటీ హాలు నిర్మించాలని కోరగా ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

ఇంకుడు గుంతలతో భూగర్భ జలాలు పెరుగుదల

విశాలాంధ్ర-చింతలపూడి: పొలాల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వల్ల భూమిలో నీటి శాతం పెరుగు తుందని ప్రగడవరం తెలుగుదేశం గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరు చినబాబు అన్నారు.చింతలపూడి మండలం ప్రగడవరం పంచాయతీ మెట్టగూడెం గ్రామంలో శనివారం ఫారం పాండ్ (ఇంకుడు గుంతల) కార్యక్రమం చక్రపు వెంకటలక్ష్మి పొలంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొలంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడం వలన భూమిలో నీళ్ల శాతం పెరిగి జల వనరులు అడుగంటి పోకుండా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో,గ్రామ సెక్రటరీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

తణుకు పురపాలక సంఘము

ఆర్.ఓ.సి.నెం.47/2024-ఎ1 తేది : 21-3-2025

2025-2026వ సంవత్సరములో రోడ్డు మార్జిన్లు రోజువారి మార్కెట్టు, ఆదివారం మార్కెట్టులలో ఆశీలు వసూలు చేసుకొను హక్కు బహిరంగ వేలం నోటీసు (4వ పిలుపు)

తణుకు పురపాలక సంఘ ఏరియాలోని రోడ్డు మార్జిన్లు రోజువారి మార్కెట్టు, ఆదివారం మార్కెట్టు మరియు కొత్తగా విలీనమైన పైడిపర్రు, వెంకట్రాయపురం, వీరభద్రపురంతో కలిపి 2025-2026 సంవత్సరమునకు అనగా ది.01-04-2025 నుండి ది.31-03-2026 ఆశీలు ఫీజులు వసూలు చేసుకొనే హక్కు గజెట్ నెం.26 ది.15-03-2024లోని షరతులు ప్రకారము ది.25-03-2025 తేది మంగళవారం ఉదయం 11.30 గంటలకు తణుకు పురపాలక సంఘ కార్యాలయము నందు కమీషనరు గారి చేత వారి అనుమతి పొందిన ఇతర అధికారిచే గానీ బహిరంగ వేలం నిర్వహించబడును. ఏ కారణము చెప్పకనే పాటను ఆమోదించుటగాని లేక వాయిదా వేయుటకుగాని, లేక తిరస్కరించుటకు గాని, ఈ దిగువ సంతకముదారునికి పూర్తి అధికారము కలదు. బహిరంగ వేలంలో పాల్గొనదలచిన వారు పురపాలక సంఘమునకు ఎటువంటి బకాయిలు ఉండరాదు మరియు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలెను. మిగిలిన విషయములు, పాట షరతులు పురపాలక సంఘములో ఆఫీసు పని దినములలో అడిగి తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పాట వివరములు	పాట సమయములో చేయవలసిన ధరావత్తు	పాట సమయములో చెల్లించవలసిన స్టాంపు డ్యూటీ డిపాజిట్టు	దాఖలు చేయవలసిన సాల్వెన్సీ మొత్తము
1.	రోడ్డు మార్జిన్లు రోజువారి మార్కెట్టు, ఆదివారపు సంత మరియు ఆదివారం మార్కెట్టు నందు 2025-26 సంవత్సరమునకు (ది.01-04-2025 నుండి ది. 31-3-2026 వరకు) ఆశీలు వసూలు చేసుకొనే హక్కు	రూ.5,00,000/-	రూ.1,50,000/-	రూ.5,00,000/-

కేంద్ర ప్రభుత్వ జి.ఎస్.టి. నోటిఫికేషన్ నం.12/2015 ది.28-05-2017 ప్రకారము మార్కెట్టు పాట విలువపై 18% జి.ఎస్.టి. పాటదారుడే చెల్లించవలెను.

సం/-. కమిషనరు,
తణుకు పురపాలక సంఘము

అంతరాయాలు లేని విద్యుత్ సరఫరా కూటమి ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే బాలరాజు

విశాలాంధ్ర-టి.నరసాపురం : ప్రజలకు అంతరాయాలు లేని విద్యుత్ అందించ డమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని పోలవరం నియోజకవర్గ శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. మండలంలోని వల్లంపట్ల, పుల్లేపు గ్రామాల్లో విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి సేకరించిన స్థలాలను, తీగలపల్లిలో నిర్మాణంలో ఉన్న సబ్ స్టేషన్ ను శనివారం ఆయన పరిశీలించారు. మండలంలోని ఏపిగుంటలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించనున్న ఫారమ్ పాండ్ (సేద్యపు నీటి కుంట)లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ మండలంలో వ్యవసాయానికి విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడడం వలన రైతులు ఇబ్బందులు పడుతున్నారని తమ దృష్టికి వచ్చిందని అన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. పోలవరం నియోజకవర్గం బుట్టాయిగూడెంలో రూ. 100కోట్లతో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మించామని, జీలుగుమిల్లి మండలం కామయ్యపాలెంలో కొత్త సబ్ స్టేషన్ మంజూరైందని ఆయన తెలిపారు. లోవోల్టేజి సమస్యలున్న చోట విద్యుత్ సమస్యలు పరిష్కరించి 24 గంటలు విద్యుత్ సరఫరా చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గడ్డమణుగు రవి, జనసేన మండల కన్వీనర్ అడపా నాగరాజు, చింతలపూడి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

కోతులు, కుక్కల కాటు నుండి ప్రజలను కాపాడండి

సర్వసభ్య సమావేశంలో పిహెచ్చి వైద్యులు, సభ్యుల వేడుకోలు

విశాలాంధ్ర-ముదినేపల్లి : పిల్లలు, పెద్దలు, మహిళలు కోతులు,కుక్కల కాటులకు గురవుతున్నారని పిహెచ్చి వైద్యులతో పాటు సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. ముదినేపల్లి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ ఏడు వేసవిలో తాగు నీటి సరఫరాకు డబ్బులు వెనకాడకుండా గ్రామపంచాయతీలు, అధికారులు సమన్వ యంతో చూడాల న్నారు.దేవపూడి పిహెచ్చి వైద్యులు మధుసూదన్ రావు మాట్లాడుతూ మండలంలో ముదినేపల్లి, దేవపూడి, గురజ పిహెచ్చిల పరిధిలో కుక్క కాటుకు , కోతి కాటుకు గురైన వారి సంఖ్య పెరుగుతోందని దాన్ని అరకట్టేం దుకు గ్రామపంచాయతీల పరిధిలో చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. మహిళల్లో రక్తహీనత కేసులు అధికమవుతున్నా యన్నారు. వారు తీసు కుంటున్న చర్యలు వివరించారు. తహసిల్దార్ సుభాని మాట్లాడుతూ రీసర్వే పై గ్రామసభలు నిర్వహించగా 240 అర్జీలు వచ్చాయని వాటిని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామ న్నారు. ఏవో వేణుమాధవ్ మాట్లాడుతూ 11 వేల ఎకరాల్లో మినుము సాగు చేసినట్లు రైతుల వద్ద నుండి 32వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పై రామకృష్ణ , వైస్ ఎంపీపీ రాచూరి రాధ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ, వివిధ శాఖల అధికారులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

వ్యవసాయ కూలీ మృతిపై కేసు నమోదు

విశాలాంధ్ర - ముదినేపల్లి : మండలంలోని సంకర్షణపురానికి చెందిన వ్యవసాయ కూలీ ముత్యాల చక్రవర్తి (30) కోత యంత్రం పల్టీకొట్టిన ప్రమాదంలో మృతి చెందిన సంగతి విధితమే. అనంతరం గుడివాడ ఆసుపత్రి నుండి మృత దేహాన్ని కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆటోలో సంకర్షణపురంకు తరలిస్తుండగా పోలీసులు అడ్డుకోవ డంతో నిరసనకు దిగడంతో సుమారు 4 గంటల పాటు రాకపోకలు జరగలేదు. అనంతరం మృతిని భార్య ముత్యాల హౌనిక ముదినేపల్లి పోలీస్ స్టేషన్లో ట్రాక్టర్ డ్రైవర్ కట్టా సుబ్బారావు కారకుడని ఫిర్యాదు చేయగా ఏఎస్ఐ పద్మజ కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో పి.ఎమ్ చేసి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నిరుపయోగంగా బీసీ బాలికల వసతి గృహం

ప్రజాధనం దుర్వినియోగం-చోద్యం చూస్తున్న అధికారులు

విశాలాంధ్ర-కొయ్యలగూడెం: ప్రభుత్వం పేద విద్యార్థులకు అనేక నిధులు వెచ్చించి ఖర్చు చేస్తుంటే ఆ అధికారుల నిర్లక్ష్యంతో ప్రజాధనం దుర్వినియోగం అవుతున్నది. వెనుకబడిన తరగతుల బాలికల కోసం దిప్పకాయలపాడు గ్రామంలో లక్షల రూపాయలు వెచ్చించి బాలికల వసతి గృహం నిర్మించారు. తొలినాళ్లలో బాలికలు వసతి గృహంలో ఉంటూ విద్యను అభ్యసించేవారు. 2014 వరకు విద్యార్థులతో హాస్టల్ కళకళలాడుతుండేది. దిప్పకాయలపాడు, కిచప్ప గూడెం, కన్నాపురం, కొయ్యలగూడెం తదితర ద్వారా ప్రాంతాల నుండి విద్యార్థినిలు వసతి గృహంలో విద్యను 2019 సంవత్సరంలో కరోనా రావడంతో వసతి గృహాన్ని లక్షలాది రూపాయలతో నిర్మిం చిన బాలికల వసతిగృహం నిరుపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఆ వసతి గృహంపై పెద్దలకన్ను పడింది. తలచిందే తడవుగా లక్షలాది రూపాయలతో నిర్మించిన బాలికల వసతి గృహం నిరుపయోగంగా ఉండడంతో గ్రామానికి చెందిన ఒక రైతు పండించిన పొగాకు పంటను వసతి గృహంలో నిలువ చేసుకోవడం జరిగింది. వసతి గృహాన్ని పొగాకు గోడౌన్‌గా మార్చేశారు. సంబంధిత బిసి అధికారులు చోద్యం చూస్తున్నారు. పలువురు ప్రజలు సమాచారం అందించినా అధికారులు అటువైపు కన్నెత్తి చూడలేదు. దీంతో లక్షలాది రూపాయల ప్రజాధనం పరుల పాలు అయినట్లు ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, స్పందించి వసతి స్వాధీనం చేసుకొని, మరమ్మతులు చేపట్టి,వసతి గృహానికి పూర్వం వైభవం తీసుకొస్తే బాగుంటుందని గ్రామస్తులు కోరుతున్నారు.

జనసైనికుడికి 25 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర- ఏలూరు : గత కొన్ని రోజులుగా బ్లడ్ క్యాన్సర్ సమస్యతో బాధపడుతున్న ఏలూరు జనసేన పార్టీకి చెందిన బొత్స శ్రావణ్ కుమార్ అనే కార్యకర్తకు ఏలూరు జనసేన పార్టీ నగర కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ మేరకు శనివారం ఏలూరులోని పార్టీ కార్యాలయంలో రూ.25 వేల నగదును నూజివీడు నియోజకవర్గ సమన్వయకర్త వర్మ ఫణి బాబు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, నగర ప్రధాన కార్యదర్శి సరిది రాజేష్, కార్యదర్శి ఎట్రించి ధర్మేంద్ర, నాయకులు రెడ్డి గౌరీ శంకర్, వీరంకి పండు, బెజవాడ నాగభూషణం కుమార్, పెరుమాళ్ళ జనార్దన్ రావు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

పార్టీ పట్ల అంకితభావం కలిగిన చెన్నారావు

విశాలాంధ్ర-చాట్రాయి: తెలుగుదేశం పార్టీ కోసం తుది శ్వాస విడిచే వరకు అంకితభావంతో పనిచేసిన కార్యకర్త చీకటి చెన్నారావు అని నూజివీడు ఏఎంసి మాజీ చైర్మన్ కాపా శ్రీనివాసరావు గుర్తు చేశారు. శనివారం చాట్రాయి మండలం చీపురుగూడెం గ్రామానికి చెందిన తెలుగు యువత నూజివీడు నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి చీకటి చెన్నారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటం వద్ద ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కాపా మాట్లాడుతూ చీకటి చెన్నారావు పార్టీ కోసం చేసిన పని విధానాన్ని గుర్తు చేశారు. చింతలపూడి ఏఎంసీ మాజీ చైర్మన్ సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలు ఆయువు పట్టని పార్టీలో తెలుగు యువత పాత్ర క్రియాశీలకమైనది అన్నారు. కార్యక్రమంలో కృష్ణ మిల్క్ యూనియన్ డైరెక్టర్ బొట్టు రామచంద్ర రావు, తెలుగు రైతు ఏలూరు జిల్లా ప్రధాన కార్యదర్శి మారంపూడి శ్రీ వాసరావు, తెలుగు రైతు నూజివీడు నియోజకవర్గ అధ్యక్షులు వెంకటరెడ్డి తదితరులు చెన్నారావు చిత్రపటం వద్ద ఘన నివాళి అర్పించారు.

CHANGE OF NAME

TUMMALAPALLI SAGARIKA, D/O VEERA BHADRARAO, R/O D.NO.3-41, SIVALAYAM STREET, PIPPARA VILLAGE, GANAPAVARAM MANDALAM-534197, I HAVE CHANGED MY NAME FROM TUMMALAPALLI NVL NARAYANA SIVA KATYAYANI SAGARIKA TO TUMMALAPALLI SAGARIKA.

CHANGE OF NAME

I, PERUMALLA SHESHAGIRI RAO (New Name), S/O DHARMA RAO, Previously Called PERUMALLA SESHAGIRI RAO (Old Name), Resident of D.No.2-36/6, Sali Peta, Near Ramalayam, Velivennu, Undrajavaram Mandal, E.G.Dt., Pin:534329, Andhrapradesh. I have changed my name from PERUMALLA SESHAGIRI RAO (Old Name) To PERUMALLA SHESHAGIRI RAO (New Name) for all practical purposes.

CHANGE OF NAME

I, SANKU VIJAYA KUMAR (New Name), S/O APPA RAO, Previously Called SANKU VIJAY KUMAR (Old Name), Resident of D.No:19-26-3/1, Bank Colony , Brahmayya Nagar, 26 th Ward, Bhimavaram, W.G.Dt., Pin:534201, Andhrapradesh. I have changed my name from SANKU VIJAY KUMAR (Old Name) To SANKU VIJAYA KUMAR (New Name) for all practical purposes.

ఫోక్సో చట్టంపై అవగాహన

విశాలాంధ్ర-తాళ్లపూడి : జిల్లా న్యాయాధికార సంస్థల ఆదేశాల మేరకు కొవ్వూరు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో పోక్సో చట్టంపై తాళ్లపూడి సచివాలయంలో న్యాయ అవగాహన సదస్సు ఏర్పాటు చేసారు. సీనియర్ సివిల్ జడ్జి జివియల్ సరస్వతి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ పోక్సో చట్టంపై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని 2012లో వచ్చిన పోక్సో చట్టం 18 ఏళ్ళ లోపు పిల్లలందర్నీ లైగిక వేధిపుల నుంచి రక్షణ కల్పిస్తుందని 12 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న వారిపై అత్యాచారానికి పాల్పేడే నిందితులకు కఠినమైన శిక్ష అమలయ్యేలా ఈ చట్టాన్ని రూపొందించారు. అత్యాచారం పాల్పడ్డ దోషులకు మరణ శిక్ష విధిస్తారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో న్యాయ వాదులు నందా, పి.హరీష్, వెంకట్రాజు మరియు ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది మహిళలు పాల్గొన్నారు .

బేడ (బుడ్గ) జంగం ఎస్సీ వర్గీకరణలో చేర్చడం అభినందనీయం

విశాలాంధ్ర - పిఠాపురం : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బేడ (బుడ్గ) జంగం కులాన్ని ఎస్సీ కులాల లిస్టులో చేరుస్తూ అసెంబ్లీ తీర్మానం చదివి వినిపించగా సభ ఏకగ్రీవంగా ఆమోదించింది. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం నియోజకవర్గ శాసన సభ్యుడు పవన్ కళ్యాణ్ దీనికి పూర్తి సహాయ సహకారాలు అందించారు. వీరు ఇరువురికి తూర్పుగోదావరి జిల్లా బేడ (బుడ్గ) జంగం సంఘం అభినందనలు తెలియచేసింది. దాదాపు 12 సంవత్సరాల నుండి ఏవర్గానికి చెందుతామో తెలియని పరిస్థితులలో కులధృవీకరణ పత్రాలు లేక పిల్లలకు చదువులు, ఉద్యోగాలు లేక చాలా ఇబ్బందులు పడుతున్న బేడ (బుడ్గ) జంగం కులానికి కూటమి ప్రభుత్వం వారి బాధలను అర్థంచేసుకొని వారిని ఎస్సీ వర్గీకరణలోకి గ్రూపు ఏలో చేరుస్తూ తీసుకున్న నిర్ణయానికి తూర్పుగోదావరి జిల్లా బేడ (బుడ్గ) జంగం సంఘం అధ్యక్షుడు వేమూలూరి రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి బోణం రవిశంకర్, కోశాధికారి పెదపాటి వెంకటరమణ మరియు కార్యవర్గ సభ్యులు వేమూలూరి నాగేశ్వరరావు, పేర్రాజు, లోకనాథం సూర్య ప్రకాష్, గోళ్ళ నాగేశ్వరరావు, తూము రాంబాబు కృతజ్ఞతలు తెలపారు.

మిల్క్ బాయిలర్స్‌కి వేతనాలు పెంపుపై హర్షం

విశాలాంధ్ర - యానాం : కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరి వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలలో పనిచేస్తున్న 947 మంది మిల్క్ బాయిలర్స్ అందరికి 10 వేలు నుండి 18 వేలు వేతనాలు పెంచిన గవర్నర్ కైలాస్ నాథన్, ముఖ్యమంత్రి రంగస్వామి విద్యాశాఖ మంత్రి నమఃశివాయలకు యానాం మిల్క్ బాయిలర్ సిబ్బంది కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా వేతనాలు పెంచడానికి కృషి చేసిన ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు యూనియన్ నాయకులు మారన్, విద్యాశాఖ అధికారులకు స్థానిక నాయకులకు సిబ్బంది పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు.

రోడ్ ప్రమాదాలు నివారణపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర - కాకినాడ : కాకినాడ ట్రాఫిక్ పోలీస్ వారు రోడ్ ప్రమాదాలు తగ్గించాలనే ఉద్దేశంతో శనివారం మధ్యాహ్నంకాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపిఎస్, సూచనలను మేరకు, మరియు కాకినాడ SDPO (ASP) దేవరాజ్ మనీష్ పాటిల్ పర్యవేక్షణలో, ట్రాఫిక్ సిఐ రమేష్, ట్రాఫిక్ 1, 2 ఎస్సై, వారి సిబ్బంది మరియు కాకినాడ ట్రాఫిక్ పోలీస్‌లు మరియు NIGHT HAWK RIDING CLUB i/c VS NIKHIL వారి సౌజన్యంతో మరియు స్వచ్ఛందంగా వచ్చిన కొంతమంది ప్రజలు చేత "హెల్మెట్ అవగాహనా ర్యాలీని నిర్వహించారు. హెల్మెట్ ధరించి వాహనం నడుపుట వలన ఉపయోగాలు గురించి మరియు ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన నిమిత్తం ఈ బైక్ ర్యాలీని నిర్వహించినారు. బైక్ ర్యాలీని కాకినాడ బోట్ క్లబ్ నుండి అచ్చంపేట జంక్షన్ వరకు ఈ బైక్ ర్యాలీని నిర్వహించారు.

దశాలవారీ అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే ముప్పిడి

విశాలాంధ్ర-తాళ్లపూడి : ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నుంచి ప్రజా ప్రయోజన కార్యక్రమాలను అభివృద్ధి పనులును ఒకటిగా సాధించు కుంటున్నామని గ్రామాల వారి ఉన్న సమస్యలలో ముఖ్యంగా రోడ్ల మాటెలా వున్నా ఎంఆర్‌జిఎస్‌లో డ్రైనేజీ నిర్మాణానికి సాంకేతిక ఇబ్బందులు ఉన్నందున వేరే నిధులతో చేయాల్సి ఉందన్నారు. తాళ్లపూడి ఎంపిపి జొన్నకుటి పోసిరాజు అధ్యక్షతన ఎంపిడీఓ టివివి. రమణ నిర్వహించిన మండల పరిషత్ సర్వ సభ్య సమావేశంలో కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. యువతను పెడత్రోవ పట్టించే గంజాయి, సారా వంటి మత్తు పదార్థాల కేసులు విషయం లో పట్టుబడ్డ వారికి ఏఒక్క నాయకుడు సపోర్ట్ చేయవద్దని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు హెచ్చరించారు. గత ప్రభుత్వాలు వదిలి పెట్టేసిన సంక్షేమ, సబ్సిడీ పథకాలను అమలులోకి తీసుకు వస్తున్నామని, ఎస్సి, ఎస్టీ, బిసి, ఓసి లకు సైతం రుణ సదుపాయాలు చేస్తున్నామన్నారు. ఎంపీటీసీలు, సర్పంచి లను గ్రామాల్లో సమస్యల గురించి చెప్పాలని కోరగా, గజ్జరం గ్రామం లో డ్రైన్, కాలనీ లే ఔట్ లో అప్రోచ్ రోడ్లు కావాలని ఎంపీటీసీ చిన్నబ్బాయి, సర్పంచ్ గండి రాంబాబులు కోరారు. దోమల బెడద తొలగించే కార్యక్రమాలు పట్ల పంచాయతీ పట్టించుకోవటం లేదని, కొత్త ఫాగింగ్ మెషీన్లు మూలకు పెట్టేసారని రావూరుపాడు ఎంపీటీసీ హరి బాబు పేర్కొన్నారు. ఎంపీటీసీ, సర్పంచ్ వంటి ప్రజా ప్రతినిధులకు కనీస సమాచారం ఇవ్వటం లేదని, సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదని వేగేశ్వరపురం సర్పంచ్ కొమ్మిరెడ్డి రామారావు హెచ్చరించారు. సమావేశం లో ముందుగా వివిధ శాఖల అధికారులు తో సమీక్ష నిర్వహించారు. రేషన్ కార్డులకు ఈ.కె.వై.సి చేయించు కోవాలని, సిబ్బంది కోఆర్డినేషన్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఇంచార్జి తహశీల్దార్ భారతి తెలిపారు. సమావేశంలో వైస్ ఎంపీపీ కోడాటి కనకమ్, పలు గ్రామాల ఎంపీటీసీ లు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర - రావులపాలెం : వైద్యం ఖర్చుల నిమిత్తం నియోజకవర్గంలోని అనేక గ్రామాల నుంచి దరఖాస్తు చేసుకున్న పలువురికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చెక్కులు పంపిణీ చేశారు. వాకపూడి లక్ష్మి జ్యోతి, వద్దిపర్రు రూ.39729, రేలంగి శ్రీను,ఈతకోట రూ.31218లు, కొప్పిశెట్టి యశ్వంత్ రాకేష్, కొమరాజులంకరూ.20000లు. చోడే కోమలి సాయి ప్రసన్న,రావులపాలెం రూ.47045, కొమ్మసత్తి పూర్ణ శంకర శివ, దేవరపల్లి రూ.80611, షేక్ మినాజ్ ఆరిఫుద్దీన్, రావులపాలెం రూ.37983, సింహాద్రి ఆదిలక్ష్మి,, పొడగట్లపల్లి రూ.23920, నామన పద్మావతి, దేవరపల్లి రూ.55005, సామంతకుర్తి అన్నపూర్ణ, మోడెకుర్రు-రూ.37028, నక్కా సిద్ధార్థ, పలివెల రూ.23400, గుత్తుల వెంకటేష్, వానపల్లి రూ.31500, వల్లెపు కుమారి, ఖండ్రిగ రూ.69800, అవిడి నాగలక్ష్మి తదితరులకు చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం రూ.6,95,680లు పేదలను ఆదు కునేందుకు తన ఆపన్న హస్తం అందించిన చంద్రబాబు నాయుడుకు ఎమ్మెల్యే సత్యానందరావు, లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలియజేసారు.

వ్యాపార సంస్థలు నెలకొల్పడంపై దృష్టి కేంద్రీకరించాలి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కాకినాడ : చదువుకోవడం కేవలం ఉద్యోగాలు చేయడానికే కాదని, స్వయం ఉపాధి వ్యాపార సంస్థలు నెలకొల్పడం మీద విద్యార్థులు దృష్టి కేంద్రీకరించాలని, ప్రభుత్వం, ఎంఎస్ఎంఇ. కార్పొరేషన్ ద్వారా ఉద్యోగార్థులకు సహకారం అందిస్తుందని కాకినాడ రూరల్ శాసన సభ్యులు పంతం వెంకటేశ్వర రావు (నానాజీ) తెలియజేసారు. కాకినాడ ఐడియల్ డిగ్రీ కళాశాలలో జరుగుతున్న, గ్రోత్ ఇంజిన్ ఆఫ్ ఇండియా జాతీయ సదస్సు ముగింపు ఉత్సవంలో శనివారం ఆయన పాల్గొని ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం, ప్రతి కార్పొరేషన్ అవసరాలకు తగినట్టుగా అర్హత కలిగిన వారిని చైర్మన్లుగా నియమిస్తుందని, ఎంఎస్ఎంఇ ద్వారా ప్రతి విద్యార్థికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడం, నిరుద్యోగ సమస్య పరిష్కారం దిశగా ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు. కాకినాడ రూరల్ నియోజక వర్గంలో ఇప్పటికే మూడు ఎంఎస్ఎంఇ. కేంద్రాలు ఏర్పాటు చేసామని, మరిన్ని కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. రెండవరోజు జాతీయ సెమినార్‌లో భాగంగా జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సిహెచ్ గణపతి, పిఆర్ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్‌సిసి అధికారి డా జె పాండురంగారావు, రామచంద్రపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ చిత్తజల్లు, కాకినాడ ప్రభుత్వ మహిళా కళాశాల డా కె యమున, ఆంధ్ర విశ్వవిద్యాలయం నుంచి డా వివిఎస్ రామకృష్ణ ఆదిత్య విశ్వవిద్యాలయం ఆచార్య ఎస్ఎస్ శివరామ కృష్ణ పాల్గొని ప్రసంగించారు. కోఆర్డినేటర్ వి నాగేశ్వరరావు, ఈ శ్రీనివాస్, వైఆర్ఎల్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

తడిచెత్త, పొడిచెత్త సేకరణ సక్రమంగా జరగాలి

విశాలాంధ్ర - ఆలమూరు : గ్రామాల్లో తడి చెత్త, పొడి చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగాలని జిల్లా పంచాయతీ అధికారి బి శాంతలక్ష్మి అన్నారు. శనివారం డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పెదపళ్ళలో ఆమె ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. చెత్త నుంచి సంపద ఉత్పత్తి కేంద్రం ఏర్పాటుపై చర్చించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య నిర్వహణను పరిశీలించారు. వ్యర్థాల నిర్వహణ అర్థవంతంగా జరిగినప్పుడే పల్లెలు పరిశుభ్రతకు నెలవుగా మారతాయని ఆమె సూచించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజు, పంచాయతీ కార్యదర్శి వేణి, సర్పంచ్ ఏడిద సత్యశ్రీ, సలాది నాగేశ్వర్రావు, మాజీ ఎంపీటీసీ మెహెర్, పంచాయతీ, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రపంచ జల దినోత్సవం

విశాలాంధ్ర - తాళ్ళరేవు : కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పత్తిగొంది గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులతో పనులను రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి ధూళిపూడి వెంకటరమణ (బాబి) భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా బాబి మాట్లాడుతూ నీరు ఉన్న ఏకైక గ్రహం భూమి, భూమి మీద ఉన్న సమస్త జీవరాశికి నీరే ఆధారం, నీరు ఉంటే సజీవం నీరు లేకుంటే నిర్జీవం. నీటిని పొదుపు చేయడమే రేపటి తరానికి మనం చేసే మేలు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఒ టి తేజస్వీ మాట్లాడుతూ ఈ ఫారం బంద తవ్వకం ద్వారా 83 పని దినాలు చేసే అవకాశం ఏర్పడిందని ఏ రైతుకు కావాల్సిన ఫీల్డ్ అసిస్టెంట్ మోకన మణిని సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ముత్యాల జయలక్ష్మి, యంపిటిసి డి రాంబాబు, పంచాయతీ మెంబర్లు పలివెల సత్తిబాబు, తులసి, రాయుడు సింహాచలం, కార్యదర్శి పితాని శ్రీరాం, వ్యవసాయ శాఖ అసిస్టెంట్ అజయ్, మోకన సుధాకర్, మేట్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - సామర్లకోట : భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా ఆదివారం సామర్లకోట భగత్ సింగ్ విజ్ఞాన కేంద్ర ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు బాలం హరిబాబు, చల్లా మహేష్‌లు తెలిపారు. శనివారం సాయంత్రం వారు మాట్లాడుతూ సామర్లకోట మెహర్ కాంప్లెక్స్ భగత్ సింగ్ విజ్ఞాన కేంద్రంలో ఉదయం 9 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందన్నారు. ఈ మెగా రక్తదాన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. అనంతరం రాత్రి 7 గంటలకు మెహర్ కాంప్లెక్స్ సెంటర్‌లో నిర్వహించే కాగడాల ప్రదర్శనను విజయవంతం చేయాలని వారు కోరారు.

ఉపాధి రుణాలకు దరఖాస్తుల వెల్లువ

- దరఖాస్తు గడువు పెంచాలని విజ్ఞప్తి
- బీసీ వర్గాల్లో ఆనందోత్సాహాలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : జగన్ ఐదేళ్ల పాలనలో రాష్ట్రంలో స్వయం ఉపాధి రుణాలకు స్వస్తి పలకడంతో కొత్తగా కొలువుతీరిన కూటమి ప్రభుత్వం భారీగా రుణాల మంజూరుకు తెరలేపింది. ఇప్పటికే ప్రభుత్వ పక్కా గృహాల మంజూరుకు ఆన్లైన్లో దరఖాస్తుల స్వీకరణ చేపట్టింది. దీనికి తోడు బీసీ వర్గాలకు చేయూతనిచ్చేందుకు వివిధ స్వయం ఉపాధి రుణాలకు ఆన్లైన్ దరఖాస్తులు పిలవడంతో ఆ వర్గాల్లో ఆనందం వ్యక్తం అవుతోంది. ఏపీలో బీసీ, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ బ్రాహ్మణ కులాలకు సైతం రుణాలు మంజూరుకు దరఖాస్తులు చేపట్టింది. 2024-25 సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బిసి కార్పోరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, క్షత్రియ, బ్రాహ్మణ కార్పోరేషన్లకు సంబంధించిన లబ్ధిదారులకు బిసి కార్పోరేషన్ ద్వారా వివిధ స్వయం ఉపాధి పథకముల ద్వారా లబ్ధిదారులకు పెద్ద ఎత్తున సబ్సిడీ రుణాలు మంజూరుకు కార్యాచరణ చేపట్టింది. అర్హులైన దరఖాస్తుదారులు AP-OBMMS ద్వారా ఆన్లైన్‌లో నమోదు చేసుకొనుటకు అవకాశం ఇవ్వడంతో నిరుద్యోగులు, చిన్న వ్యాపారులు ఉత్సాహంగా ముందుకు వస్తున్నారు. భవిష్యత్తుపై ఆశతో ఉపాధి కొరకు ఎదురు తెన్నులు చూస్తున్నారు. దీంతో ఇంటర్నెట్, మీ సేవ కేంద్రాలు, జిరాక్స్ సెంటర్లు కొన్ని రోజులుగా దరఖాస్తుదారులతో కిటకిట లాడుతున్నాయి.అయితే రుణాల దరఖాస్తు ఆన్లైన్ నమోదు ఈనెల 22తో ముగుస్తుండడంతో చాలామందికి కులం ఆదాయం సర్టిఫికెట్ సకాలంలో అందక ఆందోళన చెందుతున్నారు. గడువు పెంచాలని ఆ వర్గాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాయి. మహిళలకు ప్రత్యేకంగా కుట్టులో శిక్షణ ఇచ్చికుట్టుమిషన్లు పంపిణీ చేసేందుకు గ్రామ వార్డు సచివాలయాల్లో ఆన్లైన్ దరఖాస్తు స్వీకరిస్తున్నారు. త్వరలోనే ఎస్సీ, ఎస్టీ వర్గాలకు భారీ రుణమేళా ప్రభుత్వం ప్రకటించనున్నట్లు తెలిసింది.

పెద్దలపట్ల ప్రేమాభిమానాలు

విశాలాంధ్ర - అనపర్తి, పెదపూడి : విద్యార్థినీ, విద్యార్థులకు చిన్నతనం నుంచి పెద్దల పట్ల ప్రేమాభిమానాలు, గౌరవం కలిగించడానికి ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని జిబిఆర్ విద్యా సంస్థల సెక్రెటరీ, కరస్పాండెంట్ తేతలి ఆదిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక జిబిఆర్ సెమినార్ హాల్లో జిబిఆర్ ఎసి క్యాంపస్ నర్సరీ, ఎల్కేజీ, యుకేజీ, ఒకటి రెండు తరగతుల విద్యార్థులకు రెయిన్ బో కిడోస్ కార్యక్రమం అత్యంత వైభవంగా, వినూత్నంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆద్యంతం ఆకట్టుకున్నాయి. అనంతరం తమ గ్రాండ్ పేరెంట్స్ పట్ల ప్రేమ గౌరవం పెంపొందించే విధంగా ముఖ్యంగా చిన్నారి విద్యార్థులతోనే సత్కరించడం విశేషం. ఈ కార్యక్రమంలో జిబిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డీన్ జి హరిప్రసాద్, హెచ్ఎం రామారావు, ప్రైమరీ హెచ్ఎం భువనేశ్వరి, ప్రీ ప్రైమరీ హెచ్ఎం కామాక్షి, బీసీ క్యాంపస్ హెచ్ఎం వరలక్ష్మి, ఇంచార్జ్ వెంకటరెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ ప్రశాంతి రెడ్డి, డిగ్రీ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్స్ ఎన్ పెద్ద అబ్బాయి రెడ్డి, స్వామి, పూర్వపు ప్రిన్సిపల్స్ గొలుగూరి పాల్గొన్నారు.

అంగన్వాడీలకు శిక్షణ

విశాలాంధ్ర - జగ్గంపేట : మండల కేంద్రమైన జగ్గంపేట మండల పరిషత్ కార్యాలయంలోను, మహిళా సమాఖ్య భవనంలోను అంగన్వాడీలకు శనివారం మూడో రోజు శిక్షణ ఇచ్చారు. ఐసీడీఎస్ జగ్గంపేట ప్రాజెక్ట్ సిడిపిఓ ఎమ్ పూర్ణిమ ఆధ్వర్యంలో జగ్గంపేట, గండేపల్లి మండలాల అంగన్వాడీ కార్యకర్తలకు పోషణ భీ పడాయి పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు అమ్మాజీ, తదితరులు పాల్గొన్నారు.

పాస్‌పోర్ట్ పడిపోయినది

పెదలంక గ్రామ నివాసి అయిన బోయిడి మణి భర్త వెంకటేశ్వర్లు అను నేను నా EC పాస్పోట్ నెం: **X0526480**ను జిరాక్స్ తీసుకొనుటకు జిల్లెళ్ళవారి పేటలోని నా సోదరుడు ఇంటి దగ్గర నుండి కాత్రేని కోన సెంటర్‌కు వెళ్లినప్పుడు మార్గ మధ్యలో జారి పడిపోయినది. దొరికిన వారు తెలియ జేయగలరు.

బోయిడి మణి, భర్త : వెంకటేశ్వర్లు
పెదలంక, కాజులూరు మండలం.
సెల్ : 9951785696

ప్రకటన

నా క్లయింట్ కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం గ్రామం డోర్ నెంబర్ 11-251 నివాసి రాజనాల వెంకటేశ్వరరావు కుమారుడు రాజనాల చరణ్‌రాజ్ నాకు ఇచ్చిన సంజాయిషీ పై యవ్వనమందికి ఈ బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయునది ఏమనగా

నా క్లయింట్ కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం ఏలేశ్వరం గ్రామం డోర్ నెంబర్ 12-14/1లో చ. గ.135 ఖాళీ నీవేశా స్థలం అందాలి రేకులు ఇల్లు 5-8-2016వ తేదీన గుండాపు సత్యనారాయణ గారి భార్య గుండాపు వెంకట లక్ష్మి అనువారి నుండి కొనుగోలు చేసి ప్రత్తిపాడు సబ్ రిజిస్టర్ ఆఫీస్‌లో నెంబర్ 4138/2016గా రిజిస్ట్రేషన్ చేయంచుకోవడం జరిగింది. సదరు **దాకుమెంట్స్‌కి లింక్ దాక్యూమెంట్స్‌గా 1339/2009, 2182/2014,** అయ్యి ఉన్నవి. **03-03-2025** నా క్లయింట్ లింక్ డాకుమెంట్స్‌ని, ఇతర సామాన్లు ని ఏలేశ్వరం నుండి రాజమండ్రి తీసుకొని వెళ్తుండగా మార్గం మధ్యలో పడిపోయేనాయ్. ఈ విషయం ఏలేశ్వరం పోలీస్ వారికి రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. నా క్లయింట్ ఈ దస్తావేజులని వెరిటస్ ఫైనాన్స్ లిమిట్ ఏలేశ్వరం బ్రాంచ్ నందు కుదవ పెట్టి డబ్బులు అప్పుగా తీసుకొనిచున్నాడు. **1339/2009,2182/2014** దస్తావేజులకి ప్రత్యామ్నాయంగా సర్టిఫికెట్ కాపీని ఆ బ్రాంచ్ కి డిపాజిట్ చేస్తున్నాను కావున ఎవన్మాంది ప్రజానీకంకి తెలియజేయునది ఏమనగా సదరు ఒరిజినల్ డాకుమెంట్స్ ఎవరికైనా దొరికిన యెడల నా క్లయింట్‌కి ఇవ్వగలరు అని తెలియజేయుచున్నాను ఆ దస్తావేజులు ఎవరికైనా దొరికిన యెడల దానిని ఎవరైనా వినియోగించిన యెడల చట్ట విరుద్ధం అగును వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. కావున ఈ ప్రకటన జారీ చెయ్యడం జరిగింది

చిత్తంశెట్టి పూలయ్య, అడ్వకేట్, మెయిన్ రోడ్,
ఏలేశ్వరం, కాకినాడ జిల్లా, పిన్ కోడ్ 533429

వడగాల్పులపై అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - సీతానగరం: వడగాల్పులు తీవ్రత దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఏ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ ఎమ్ భారతి, తహసిల్దార్ ఏ శ్రీనివాస్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులతో వేసవి వడగాల్పులు పై ప్రజలను రక్షించే విధంగా సమన్వయంతో పనిచేయాలని సమావేశం ఏర్పాటు చేసి సూచనలు అందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ గ్రామ పంచాయితీ పరిధిలో చలివెంద్రాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అలాగే ఉపాధి హామీ కులీల పని వేళలు ఉదయం 11 గంటల వరకూ ఉండాలని దానితో పాటు వారు పనిచేయు సమయంలో తాగునీటి ఏర్పాటు చేయవలని ఆదేశించారు. ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ ప్రకాష్ మాట్లాడుతూ అన్ని గ్రామాలలో ఉన్న మంచినీటి ట్యాంకలను క్రమం తప్పకుండా శుభ్రం చేయవలసినదిగా తగు సూచనలు జారీ చేశారు. మండల వైద్య అధికారి డాక్టర్ చైతన్య మాట్లాడుతూ ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ ఉదయం 11గంటల లోపు పనులను పూర్తి చేసుకొని తమ తమ ఇళ్లకే పరిమితం అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ మూర్తి, వ్యవసాయ అధికారి సూర్య రమేష్, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అయోడిన్ లోపంతో ఆరోగ్య సమస్యలు

విశాలాంధ్ర - ఆలమూరు : అయోడిన్ లోపంతో అనేక ఆరోగ్య సమస్యలు ఉత్పన్నమవుతాయని అంబేద్కర్ కోనసీమ జిల్లా ఐజిడి కోఆర్డినేటర్ కె శ్రీనివాస్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో మండల కేంద్రమైన ఆలమూరు శివారు కొత్తూరు సెంటర్లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల, నర్సిపూడి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల నందు ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ ఢిల్లీ వారిచే అయోడిన్ లోపంతో పిల్లలకు ఎటువంటి అనారోగ్యాలు వస్తాయి అనే విషయంపై పోషణ మేళ, అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి బి అప్పాజీ హాజరై ఈ మేళను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయోడిన్ లోపంతో పిల్లలతోపాటు, మహిళలు అనేక రుగ్మతలకు గురవుతారని, అంతా ప్రతి రోజూ కనీసం 150 మిల్లీగ్రాముల అయోడిన్ తీసుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల సమోదు ప్రక్రియ (ఎత్తు,బరువు), ఆరోగ్యకరమైన వంట పద్ధతులు, మీ ఆహారం తెలుసుకోండి, పౌష్టికాహారం అనే విషయాలపై అవగాహన కలిపిస్తూ రింగ్ గేమ్, క్విజ్ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి చంద్రశేఖర్ బాబు, ఓఆర్డబ్ల్యు ఎస్ సునీత, ఉపాధ్యాయులు, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతుల వివాహ రజితోత్సవం

విశాలాంధ్ర - గండేపల్లి : స్థానిక పరిణయ ఫంక్షన్ హాల్‌లో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతుల 25వ పెళ్లిరోజు సందర్భంగా జ్యోతుల నవీన్ తనయుడు అనీష్ నెహ్రూ అంగరంగ వైభవంగా నవీన్ లక్ష్మీదేవి దంపతుల వివాహ రజతోత్స వేడుకలు నిర్వహించారు. ముందుగా జగ్గంపేట నవీన్ ఇంటివద్ద అన్నవరం సత్యనారాయణ స్వామి వారి వ్రతం నోమకుని పరిణయ ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. నవీన్ తల్లిదండ్రులు జగ్గంపేట శాసనసభ్యులు, టీటీడీ బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ మణి దంపతులు నవీన్ లక్ష్మీదేవిలకు దండలు మార్పించి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. జ్యోతుల నవీన్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసేందుకు మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, అనంత ఉదయ భాస్కర్, కూడా చైర్మన్ తుమ్మల బాబు, మాజీ ఎంపీ గిరిజాల వెంకటస్వామి నాయుడు, మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు, ఎస్‌విఎస్ఎన్ వర్మ, పర్వత బాపనమ్మ, గన్ని కృష్ణ, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ప్రభుత్వ సలహాదారు శ్రీరామ్ సత్యనారాయణ, నిమ్మకాయల రంగనాథ్, జక్కంపూడి గణేష్, వరుపుల తమ్మయ్య బాబు, తుమ్మలపల్లి రమేష్, నాలుగు మండలాల అధికారులు, కుటమి నాయకులు, వేలాదిగా కార్యకర్తలు పాల్గొన్నారు.

జనసంద్రంగా వాడపల్లి దివ్య క్షేత్రం

విశాలాంధ్ర - ఆత్రేయపురం : కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్త కుండా ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు. మజ్జిగ, ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. కొత్తపేట డిప్యూటీ సూపర్నెండెంట్ ఆఫ్ పోలీస్ సుంకర మురళీమోహన్ శనివారం శ్రీ స్వామివారిని దర్శించుకుని భక్తుల యొక్క సౌకర్యాలను మరియు సూచనలను అందించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా వివిధ రాష్ట్రాల నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.50,96,624 వచ్చింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, సూపరింటె పి రాంబాబు వర్మ, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు(గబ్బర్ సింగ్), లొల్ల సర్పంచ్ కాయల జగన్నాథం, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సిఐ విద్యాసాగర్, ఎస్ఐ ఎస్ రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

యూనివర్సిటీ టాపర్‌గా హేమా విజిత

విశాలాంధ్ర - అమలాపురం : వైద్యశాస్త్రంకు సంబంధించి పీజీ పరీక్షల్లో అమలాపురం మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన డాక్టర్ కరాటం హేమ విజిత విశాఖపట్నం గీతం యూనివర్సిటీ టాపర్‌గా నిలిచినట్లు ఆమె తండ్రి అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల కరస్పాండెంట్ కెవిఆర్ ఎన్ నరసింహారావు శనివారం తెలిపారు. ఆమెకు యూనివర్సిటీలో జరిగిన కార్యక్రమంలో గోల్డ్ మెడల్, ప్రశంస పత్రంతో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ అభినం దించారు. హేమ విజితను శ్రీ వెంకటేశ్వర కళాశాల ప్రిన్సిపాల్ కె మనోహర్, సేవ రత్న కరాటం ప్రవీణ్, ఎండి శ్రావణ్ దిలీప్, కే పద్మావతి, వై వరప్రసాద్, సౌందర్య, డాక్టర్ ఎం శ్రీరామ్, ఎం గోపాలరావు, ఎం విజయలక్ష్మి, అఖిల్ కుమార్, శివప్రసాద్, రామారావు, వెంకటేశ్వరి, కుమారి, సత్తిరాజు తదితరులు అభినందించారు.

బీహార్ కార్మికులకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - గండేపల్లి : కేంద్ర, రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు భిక్కిన విశ్వేశ్వరరావు ఆదేశాల మేరకు బీహార్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గండేపల్లి మండలం యల్లమిల్లిలో జెట్టి గ్రానైట్ క్వారీ లో పని చేస్తున్న బీహార్ కార్మికులకు స్వీట్లు పంచి శుభాకాంక్షలు తెలిపారు. వారికి భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందన్నారు. అన్ని వేళల అందుబాటులో వుంటామని జగ్గంపేట నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ ధాట్ల కృష్ణ వర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో గండేపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు తోరాటి వెంకన్న, జగ్గంపేట మండల అధ్యక్షుడు పల్లరాము, కిర్లంపూడి మండల అధ్యక్షుడు సరకణం రాజబాబు, యాళ్ళ విష్ణు, పెనుమత్స సుబ్బరాజు పాల్గొన్నారు.

అనపర్తి రైల్వే స్టేషన్‌లో జన్మభూమి హాల్ట్‌కు కృషి చేయాలి

విశాలాంధ్ర - అనపర్తి : నియోజకవర్గ కేంద్రం అనపర్తి రైల్వే స్టేషన్‌లో జన్మభూమి హాల్ట్‌కి కృషి చేయాలని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని కోరుతూ గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు వినతి పత్రం అందజేశారు. శనివారం విశాఖపట్నం పర్యట నలో ఉన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని గోదావరి రెడ్డి కల్చరల్ అసోసియేషన్ సభ్యులు కలిసి జన్మభూమి హాల్ట్ కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ రాజ మహేంద్రవరం ఎంపీ పురందేశ్వరి, తాను ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం దృష్టికి జన్మభూమి హాల్ట్ విషయాన్ని తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. త్వరలోనే అనపర్తిలో జన్మభూమి ఎక్స్ప్రెస్‌కి హాల్ట్ ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు.

ఫోక్సో చట్టంపై అవగాహన

విశాలాంధ్ర - కరప : కరప నక్క సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ నందు శనివారం బాల బాలికలకు ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సదస్సుకు కాకినాడ జిల్లా జూనియర్ సివిల్ జడ్జ్ సెకండ్ అడిషనల్ కుమారి ఎం ప్రసన్నలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొని బాల బాలికలకు చట్టాలపై అవగాహన కల్పించారు. చిన్న వయసులోనే బాలలలో నేర ప్రవృత్తి అధికమవుతుందని దీనికి ముఖ్యంగా సోషల్ మీడియా, సినిమాలు, టీవీ చానల్స్, సెల్ ఫోన్స్ మొదలగునవి బాల్య దశలో విద్యార్థులపై నెగెటివ్ ప్రభావాన్ని చూపిస్తున్నాయని ప్రసన్న లక్ష్మి పేర్కొన్నారు. బాల్యంలో అవగాహన లోపంతో నేర ప్రవృత్తితో పాల్గొనకుండా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు చెప్పినట్లు నడుచుకుని భవిష్యత్తుకు బాల్య దశమించే బాటలు వేసుకోవాలన్నారు. కరప ఎస్సై టి సునీత మాట్లాడుతూ విద్యార్థులు తమ తల్లిదండ్రులు చెప్పినట్టు నడుచుకుంటూ ఉపాధ్యాయులు చెప్పిన పాటలు శ్రద్ధగా వింటూ సత్ప్ర వర్తన కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్టాఫ్ సెక్రటరీ శ్రీరామ చంద్రమూర్తి, ప్రసాద్ కుమార్ ,రామ్మోహన్, శ్రీనివాస్, భారతి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్

విశాలాంధ్ర - కాకినాడ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో యుసిఇకెలోని సివిల్ ఇంజనీరింగ్ (సిఈ) విభాగం వారు సౌధా-2కె 25 పేరుతో జాతీయస్థాయి సింపోజియం టెక్‌ఫెస్ట్‌ను రెండు రోజుల పాటు నిర్వహించనున్నారు. శనివారం ప్రారంభోత్సవం అలూమ్ని ఆడిటోరియంలో నిర్వహించారు. యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాకినాడ సీ పోర్ట్స్ డిప్యూటీ జనరల్ మేనేజర్ పి రవికుమార్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా విశిష్ట అతిథిగా గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ సిఎస్ఆర్‌కె ప్రసాద్ విచ్చేశారు. అతిథిగా ఓఎస్‌డి & సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొ డి కోటేశ్వరరావు వేదికనలంకరించారు. జ్యోతిప్రజ్వలన అనంతరం సివిల్ ఇంజనీరింగ్ విభాగం సావనీర్‌ను ముఖ్య అతిథులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పి రవికుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సివిల్ ఇంజనీరింగ్ విభాగం విద్యార్థులకు ఇటువంటి టెక్‌ఫెస్ట్‌లు చాలా అవసరమన్నారు. విద్యార్థులు తమ కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిదిద్దుకునేందుకు టెక్‌ఫెస్ట్‌లు గొప్ప అవకాశమన్నారు. వినూత్న ఆవిష్కరణలు, సమాజానికి ఉపయోగపడే పరిశోధనలు, స్టార్టప్‌లకు టెక్‌ఫెస్ట్‌లు మంచి వేదికగా నిలుస్తాయన్నారు. కాకినాడ సీ పోర్ట్స్ చేపడుతున్న కార్యకలాపాలను వీడియో ప్రజంటేషన్ ద్వారా వివరించారు. దేశం మొత్తం మీద తొలుత ఇక్కడే సిసి కెమెరాలు ఏర్పాటుచేసి పోర్టు కార్యకలాపాలను పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఉపకులపతి ప్రొ సిఎస్ఆర్‌కె ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకతను వెలికితీసేందుకు ఇటువంటి టెక్‌ఫెస్ట్‌లు నిర్వహిస్తున్న సివిల్ ఇంజనీరింగ్ విభాగాన్ని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. నూతన సాంకేతిక విషయ పరిజ్ఞానం

పెంపొందించేలా ఫెస్ట్‌లను రూపకల్పన చేయా లని విద్యార్థులకు సూచించారు. వచ్చే ఏడాదికి 1500 మంది సీటింగ్ సామర్థ్యంతో నిర్మిస్తున్న ఆడిటోరియం అందుబాటులోకి రానుందని, తద్వారా అన్ని ఇంజనీరింగ్ విభాగాల విద్యార్థులు ఒకేసారి టెక్‌ఫెస్ట్‌లు నిర్వహించేందుకు వీలు కలుగుతుందన్నారు. ప్రొ డి కోటేశ్వరరావు మాట్లాడుతూ నాగరికత అనేది సివిల్ ఇంజనీర్ల నుండి ఉద్భవించిందన్నారు. అనంతరం ముఖ్య అతిథి పి రవికుమార్‌ని అతిథులు దుశ్శాలువాతో సత్కరించి మెమెంటోను బహూకరించారు. టెక్‌ఫెస్ట్‌లో భాగంగా సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఏర్పాటు చేసిన వర్క్‌షాప్స్, ప్రాజెక్టులు, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్, ఎగ్జిబిషన్స్‌ను ఉపకులపతి ప్రొ సిఎస్ఆర్‌కె ప్రసాద్ ఓఎస్‌డి ప్రొ డి కోటేశ్వరరావు, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ ఎన్ మోహన్‌రావు, వైస్ ప్రిన్సిపాల్ ప్రొ ఎం స్వరూపారాణి, డైరెక్టర్లు, అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లతో కలిసి సందర్శించారు. టెక్‌ఫెస్ట్‌లో భాగంగా సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్‌షాప్స్, ప్రాజెక్టులు, పేపర్ ప్రజంటేషన్, పోస్టర్ ప్రజంటేషన్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, యుసిఇకె వైస్ ప్రిన్సిపాల్, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధ్యాపకులు, ఫ్యాకల్టీ కో-ఆర్డినేటర్లు, స్టూడెంట్ కో-ఆర్డినేటర్లు, యుసిఇకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మహిళా భద్రత కోసమే శక్తి యాప్

విశాలాంధ్ర - సీతానగరం: మహిళా భద్రత కోసమే శక్తి యాప్ అని ఎస్ఐడి రామ్‌కుమార్ అన్నారు. శనివారం మండల వ్యాప్తంగా పాఠశాలల్లో మహిళా శక్తి టీమ్, ఎస్ ఐ రామ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా మహిళా, పిల్లల భద్రత కోసమే ప్రత్యేకంగా మహిళా శక్తి యాప్ ను రూపొందించారు అని అన్నారు. ఈ యాప్ ప్రతీ ఒక్క మహిళా మొబైల్ స్మార్ట్ ఫోన్లో ఉండాలని అన్నారు. ఈ యాప్ వల్ల మీరు ఎప్పుడూ ఏ ఆపదలో ఉన్న తక్షణమే సమాచారం మీ దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్ కు చేరుతుంది అని అన్నారు. అలాగే మీ ఫిర్యాదులను 112 టోల్ ఫ్రీ ఫోన్ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజమహేంద్రవరం మహిళా శక్తి టీమ్, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, మహిళలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర - సీతానగరం: బీఎల్ఓస్ నిత్యం అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ ఏ శ్రీనివాస్ అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో తహసీల్దార్ ఏ శ్రీనివాస్ అధ్యక్షతన బూత్ లెవెల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఉన్న బూత్ లెవెల్ అధికారులు నిత్యం అప్రమత్తంగా ఉంటూ ఓటర్ జాబితాలో మార్పులు చేర్పులను నమోదు చేస్తూ ఉండాలన్నారు. ఎన్నికల సమయంలోనే కాకుండా ఇలాంటి ఖాళీ సమయాలలో ఓటర్ జాబితాలోని తప్పులను గుర్తించి వాటిని సరి చేసే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తమ ఓటు నమోదు చేసుకుని ఎన్నికల సమయంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ఉన్న బి ఎల్ ఓస్ పాల్గొన్నారు.

న్యాయ అవగాహన సదస్సు

విశాలాంధ్ర - రాజోలు : చింతలపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు జరిగింది. సర్పంచ్ మట్టా ప్రసన్న కుమారి సురేష్ అధ్యక్షతన జరిగిన సదస్సుకు జూనియర్ సివిల్ జడ్జి కె హిమబిందు ముఖ్య అతిథిగా పాల్గొని బాల్య వివాహ నిషేధ చట్టం, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన, మహిళా రక్షణ చట్టాలపై అవగాహన కల్పించారు. రాజోలు మండల లీగల్ సర్వీస్ కమిటీ సభ్యురాలు జి రజిత, వైఎస్ ఎంపీపీ ఇంటిపల్లి ఆనందరాజు, ఎఎస్ఐ సాయిబాబు, రాజోలు జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ సూపరింటెండెంట్ ఎం శ్రీనివాస్ రావు, అంగన్వాడీ కార్యకర్తలు, డ్వాక్రా సంఘాల యానిమేటర్లు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా నిర్మలగిరి మేరీమాత ఉత్సవాలు

విశాలాంధ్ర-దేవరపల్లి: నిర్మలగిరి మేరీమాత ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని ఏలూరు పీఠాధిపతి పొలిమేర జయరావు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం గౌరీపట్నంలో నిర్మలగిరి మేరీమాత ఉత్సవాలు శనివారం ఘనంగా ప్రారంభమై ఉత్సవాల్లో పాల్గొన్న పీఠాధిపతి పులిమేర జయరావు మాట్లాడుతూ గౌరీపట్నంలో నిర్మలగిరి మేరీమాత ఉత్సవాలు గత 40 సంవత్సరాలుగా జరుగుతున్నాయన్నారు. ఉత్సవాలు ప్రారంభ సందర్భంగా ఏర్పాటు చేసిన బైబిల్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిలకించారు. అనంతరం తిరుమలగిరి పుణ్యక్షేత్రంలో నిర్మించిన మరుగుదొడ్ల సముదాయానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు. నిర్మగిరి మేరీ మాత స్వరూపం వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి భక్తులను ఆశీర్వదించారు. అనంతరం పీఠాధిపతి జయరావు విలేకరులతో మాట్లాడుతూ ఏలూరులో అమల్లోద్భవి మాత జూబ్లీ

ఉత్సవాలు 2027లో ప్రారంభమవుతాయని దీనికి ఎప్పటి నుండే ప్రణాళికలు రూపొందిస్తున్నామని అన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ గుణం కలిగి ఉండాలని ఆయన అన్నారు. శనివారం ఉదయం నిర్మల్ గిరి క్షేత్రం వద్ద ఫాదర్ కే ఏసుబాబు గిరీష్ రవికుమార్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . ఏసేపు చరిత్ర నూజివీడు వారిచే బుర్రకథ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ జాన్ పీటర్ ఫాదర్ బాల బివి ప్రసాద్ నిర్మలగిరి పుణ్యక్షేత్రం అన్నదానం కాంట్రాక్టర్ నాగేశ్వరరావు పలువురు ఫాదర్లు పాల్గొన్నారు

ఉల్లాస్ పరీక్షపై ఇన్విజిలేటర్లకు శిక్షణ

విశాలాంధ్ర -పెరవలి : జిల్లా వయోజన విద్య ఆధ్వర్యంలో శనివారం పెరవలి డ్వాక్రా కార్యాల యం నందు వాలంటరీ టీచర్లకు శిక్షణా కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో డీఆర్పీ ఏపీఎం బందారు రామకృష్ణ మాట్లాడుతూ పెరవలి మండలంలో ఉల్లాస్ సమాజంలో అందరికీ జీవితకాల అభ్యసన అనే కార్యక్రమంలో 700 మంది సభ్యులకు 2024 నవంబర్ నెల నుంచి మార్చ్ 22 వ తేదీ వరకు క్లాసులు నిర్వహించడం జరిగిందన్నారు. పెరవలి మండలంలో 25 పరీక్ష కేంద్రాలు కేటాయించడం జరిగిందని ఆకేంద్రాలలో ఉల్లాస్ పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇన్విజిలేటర్స్‌కు శనివారం పరీక్ష ఏ విధంగా నిర్వహించాలి అనే అంశం పైన శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్విజిలేటర్లు, సీసీలు కె. కనకదుర్గ, టి శ్రీనివాస్, అకౌంటెంట్ టి.మహాలక్ష్మి మరియు వాలంటరీ టీచర్స్ పాల్గొన్నారు.

బాల్య వివాహాలపై అవగాహన

విశాలాంధ్ర-దేవరపల్లి: లైంగిక వేధింపులు బాల్య వివాహాలపై ప్రత్యేక చట్టాలు ఉన్నాయని వాటిపై అవగాహన కల్పించడం జరుగుతుందని కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి సాయికృష్ణ పేర్కొన్నారు. దేవరపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం లైంగిక వేధింపులు బాల్య వివాహాలపై లైంగిక దాడులు బాల్య వివాహాలపైఅవగాహన సదస్సు శనివారం జరిగింది. దేవరపల్లికి చెందిన న్యాయవాది కేసిరాజు అరవింద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కొవ్వూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ జి సాయి కృష్ణ మాట్లాడుతూ 2012 సంవత్సరం నవంబర్ 14న లైంగిక వేధింపులపై ప్రత్యేక చట్టం వచ్చిందని ఆయన అన్నారు. మైనర్ బాలికలపై అత్యాయత్నం అత్యాచారం వంటివి జరిగితే శిక్షలు కఠినంగా ఉంటాయి అన్నారు. ముఖ్యంగా చట్టంలో ఏడు రకాల అభియోగాలపై శిక్షలు ఉన్నాయని ఆయన వెల్లడించారు. ముఖ్యంగా అశ్లీల చిత్రాలు చూసిన వాటిని వైరల్ చేసిన కేసు నమోదు చేయడం

జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా మైనర్ పిల్లలు సెల్ ఫోన్లు చూసి ప్రలోభాలకు గురవుతున్నారని సెల్ ఫోన్లు మంచిగా వాడాలని చెడు అలవాట్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ వాడకూడదని హెచ్చరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఈ చట్టాలపై అంగన్వాడీ, ఆశ వర్కర్లు అవగాహన కల్పించడానికి ఈ సదస్సును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఉపాధ్యక్షుడు మద్రి వెంకటేశు , న్యాయవాది కేసు రాజు, అరవింద్ ఏ సుధాకర్, దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు, దేవరపల్లి ఎస్సై వి సుబ్రహ్మణ్యం, మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ కుసుమ దేవరపల్లి మండలంలో ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలకు దశలవారీగా పోరాటం : మధు

విశాలాంధ్ర - అమలాపురం : ఇళ్ల స్థలాల కోసం సిపిఐ దశలవారీగా పోరాటాలు చేసిందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు స్పష్టం చేశారు. శనివారం అమలాపురం ఎస్టీయూ కార్యాలయంలో జరిగిన సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశంలో తాటిపాక మధు మాట్లాడుతూ పేదల ఇళ్ల స్థలాల కోసం ఉద్యమాలు చేపట్టి ఇళ్ల స్థలాలు సాధించేవరకు పోరాటం చేస్తామన్నారు. ఏప్రిల్ నెల నుండి సహకార వారోత్సవాలు నిర్వహిస్తామని, జూన్ నుండి రాష్ట్ర మహాసభలు జరుగు తాయన్నారు. పోలవరం కోసం ఉద్యమం జరుగుతుం దన్నారు. గతంలో మాదిరి యజమాలు చేస్తే ప్రజలు మద్దతు లభించడం లేదని ప్రజా సమస్యలపై ప్రజల వద్దకు వెళ్లి ఉద్యమం చేస్తామని తాటిపాక మధు తెలిపారు. ఇళ్ల స్థలాల కోసం ప్రతి నియోజకవర్గానికి వెళ్లి ప్రజల కష్టాలను స్వయంగా విని దరఖాస్తులు తీసుకొని కలెక్టరేట్లలో నివే దిస్తామని, స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ళు గడిచిన స్వాతంత్ర ఫలాలు బడుగు, బలహీన వర్గాలకు అందటం లేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సిపిఐ శత వార్షికోత్సవ వాల్లను గ్రామస్థాయికి తీసుకెళ్ళటమే

తీసుకువెళ్లి ప్రజలను చైతన్య పరచడమే ధ్యేయంగా ప్రతి సిపిఐ కార్యకర్త పని చేయాలని తాటిపాక మధు పిలుపునిచ్చారు. గతంలో ఎక్కడో ఒకచోట ఎమర్జెన్సీ పరిస్థితులు ఉండేవని ఇప్పుడు ప్రతిచోట ఎమర్జెన్సీ స్థితిలో కనిపించడం దారుణం అన్నారు. మతతత్వ బీజేపీ పాలనలో రాజ్యాంగం రక్షణ ప్రమాదంలో పడిందని దానిని కాపాడుకునేందుకు సీపీఐ రాజీలేని పోరాటం చేస్తుందన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు దేగ ప్రభాకర్, జిల్లా కార్యదర్శి కే సత్తిబాబు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకుడు రామకృష్ణ, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు వాసంశెట్టి సత్తిరాజు, జిల్లా కార్యదర్శి ఊటాల వెంకటేష్, మోకా శీను, బీవీ రమణ పెదరులు పాల్గొన్నారు.

నీటి అవసరాలు తీర్చాలి : మంత్రి దుర్గేష్

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలులో పట్టణంలోని 28 వార్డుల్లో ప్రజలకు వేసవిలో నీటి కొరత లేకుండా మంచినీరు సరఫరా చేయాలని మున్సిపల్ అధికారులను మంత్రి కందుల దుర్గేష్ ఆదేశించారు. మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో మంత్రి కందుల దుర్గేష్ స్థానిక బస్టాండ్ సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ప్రజల దాహార్తిని తీర్చేలా పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలు చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి కోరారు. రోజురోజుకు ఎండ తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలంతా తగు జాగ్రత్తలు తీసుకోవాలని మంత్రి దుర్గేష్ సూచించారు. వడదెబ్బ తగిలే అవకాశముందంతో ప్రజలంతా అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దని సూచించారు. ఏవైనా పనులు ఉంటే ఉదయం, సాయంత్రం వేళల్లో చేసుకోవాలన్నారు. ఇంట్లోనే ఉండేందుకు ప్రయత్నించాలని, తప్పనిసరైతే చేతిలో వాటర్ బాటిల్, గొడుగు, టోపీలు, కాటన్ దుస్తులు ధరించి బయటికి రావాలని సూచించారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని సదుపాయాలు ఏర్పాటు చేస్తామన్నారు. ఆస్పత్రుల్లో ఎలక్ట్రోల్ వాటర్, ఓఆర్ఎస్ లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై వైద్యశాఖాధికారులతో చర్చించానన్నారు. డీహైడ్రేషన్ కాకుండా ఎప్పటికప్పుడు నీళ్లు తాగుతూ ఉండాలని సూచించారు. అనంతరం మంత్రి కందుల దుర్గేష్ పలువురికి మజ్జిగ, మంచినీళ్లను తన చేతుల మీదుగా స్వయంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా మార్చి నెల నుండే రాష్ట్రంలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉందన్నారు. ప్రత్యేకించి నిడదవోలు ప్రాంతంలో ఎండలు మరీ ఎక్కువగా ఉన్నాయన్నారు. గతంలో నిడదవోలు పట్టణంలో మూడు చలివేంద్రాలు ఏర్పాటు చేస్తే ప్రస్తుతం ఆ సంఖ్య 6కు పెంచాలని మున్సిపల్ కమిషనర్కు సూచించానన్నారు. ఎక్కడెక్కడ మంచినీటి సదుపాయం లేదో గుర్తించి ఆయా ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా ప్రజలకు నిత్యం మంచి నీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించానన్నారు. అవసరమైతే అదనపు

ట్యాంకర్లు ఏర్పాటు చేసైనా సరే ప్రజలకు నీటి కొరత లేకుండా చూడాలన్నారు. చలివేంద్రం ద్వారా మున్సిపాలిటీ అందించే నీరు, మజ్జిగ విషయంలో నాణ్యతకు లోటులేదన్నారు. రాబోయే రోజుల్లో నీటి ఎద్దడి లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని మున్సిపాలిటీ కార్యాలయ అధికారులకు ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ సూచించారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భూపతి ఆదినారాయణ, కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

భగత్ సింగ్ స్ఫూర్తితో యువత పోరాడాలి : మన్నవ

విశాలాంధ్ర-ఏలూరు: విద్యార్థులు భగత్‌సింగ్ రచనలను అధ్యాయనం చేసి ఆయన స్ఫూర్తితో పోరాడాలని ఏఐవైఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏలూరు జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్‌ల 94వ వర్ధంతి సభ స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఆడిటోరియం నందు ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శివకుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సెమినార్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మన్నవ కృష్ణ చైతన్య మాట్లాడుతూ సామ్రాజ్య వాద దోపిడీని సాధ్యమైనంత ఎక్కువ కాలం కొనసాగించే గాంధీ అహింసవాద పద్ధతులను భగత్‌సింగ్ వ్యతిరేకం చారన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక చైతన్యాన్ని ప్రజల్లో వ్యాపింపచేట్లు తీవ్రంగా కృషి చేశారన్నారు. గాంధీ మార్గానికి భిన్నంగా మార్క్సిస్టు మార్గాన్ని యువతరానికి భగత్ సింగ్ సూచించాడన్నారు. గాంధీ, నెహ్రూలు సామ్రాజ్యవాదులకు తొత్తుగా వ్యవహరించారని, ఆనాడు భగత్ సింగ్ ఉరిశిక్ష తప్పించడానికి ప్రయత్నం చేయకపోగా ముందుగానే ఉరిశిక్ష వేయాల్సిందిగా సలహా ఇచ్చారన్నారు. నేడు పాలకులు పెంచి పోషిస్తున్న నిరుద్యోగాన్ని, పేదరికాన్ని ప్రశ్నించకుండా ఉండటం కోసం, భగత్ సింగ్ గురించి విద్యార్థి యువకులకు తెలియనివ్వకుండా జాగ్రత్త పడుతున్నారని విమర్శించారు. నేటి విద్యార్థి, యువత భగత్ సింగ్ ను చదవాలని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని, దేశంలో ఉన్న అసమాన తలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం సాయి కుమార్ మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ తన ఏడేళ్ల రాజకీయ జీవితకాలంలో బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ప్రపంచంలోని సామ్రాజ్యవాదం సమూలంగా అంతం కావాలని, భారత దేశానికి సంపూర్ణ స్వరాజ్యం కావాలని పోరాడాడన్నారు. నేడు మన పాలకులు విద్యా,వైద్యం మొదలుకొని అన్ని

రంగాలను ప్రైవేటీకరిస్తూ కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నారన్నారని విమర్శించారు. జాతీయ విద్యా విధానం - 2020 పేరుతో కేంద్ర ప్రభుత్వం విద్యారంగంపై సాగిస్తున్న దాడి పేద, మధ్యతరగతి విద్యార్థుల్ని డ్రాపౌట్లుగా మిగల్చడానికి మాత్రమే తోడ్పడుతుందనీ, పాఠ్యాంశాల్లోకి కాషాయికరణను, మూఢ విశ్వాసాలను చొప్పిస్తూ,చరిత్ర వక్రీకరిస్తున్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఎం క్రాంతి కుమార్, కళాశాల విద్యార్థినీలు గాయత్రి, రచన పాల్గొన్నారు.

వైద్యులు కంటే నర్సులే మిన్న : గన్ని

విశాలాంధ్ర - రాజానగరం : రోగాలు భారిన పడి చికిత్స పొందేందుకు ఆసుపత్రిలకు వచ్చే రోగుల(పేషెంట్)కి వైద్య చరిత్ర వైద్యం అందించే వైద్యులు కంటే వాటిని అమలు చేసే నర్సులే మిన్న అని జిఎస్ఎల్ విద్య సంస్థలు అధినేత డాక్టర్ గన్ని భాస్కరరావు అన్నారు. మండలంలోని జిఎస్ఎల్, స్వతంత్ర నర్సింగ్ కళాశాల 2025 బ్యాచ్ ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా ఇందుకు సంబంధించిన బ్యాచ్‌కి ఆరోహణ(పైపైకి ఎదుగుదల)అనే నామకరణం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య చికిత్సలకు సంబంధించి డాక్టర్లు నిర్ణయాలు తీసుకున్నప్పటికీ, సూచనలు అందించినప్పటికి వాటిని పూర్తిగా అమలు చేసేది నర్సులు మాత్రమేనన్నారు. రౌండ్స్‌కి వెళ్ళే డాక్టర్లకంటే 24 గంటలూ పర్యవేక్షించే నర్సులకే పేషెంట్ల లక్షణాల గురించి బాగా తెలుస్తుందన్నారు. విద్య ప్రమాణాలకు గుర్తింపైన నాక్ B+ గుర్తింపు తమ కళాశాలకి వచ్చిన తర్వాత ఇదే మొదటి బ్యాచ్ అని, ప్రతీ నర్సింగ్ విద్యార్థి ఈ సదుపాయాలను పూర్తిగా వినియోగించుకోవాలని సూచించారు. మెడికల్ కాలేజి సూపరింటెండెంట్ బ్రిగేడియర్ డాక్టర్ టివిఎస్పి.మూర్తి మాట్లాడుతూ కేరళ, పశ్చిమ బెంగాల్ మొదలైన దూరప్రాంతాలనుంచి వచ్చిన మేల్ అండ్ ఫిమేల్ నర్సింగ్ విద్యార్థులను అభినందించారు. మెడికల్ కాలేజి ప్రిన్సిపాల్ మేజర్ జనరల్ డాక్టర్ వి గురునాధ్ మాట్లాడుతూ నర్సింగ్ విద్యలకు అదనంగా భిన్న ప్రాంతాల భాషా సంస్కృతులను అర్థం చేసుకోగలిగిన అవకాశం జిఎస్ఎస్ - స్వతంత్ర నర్సింగ్ కాలేజీల విద్యార్థులకు లభించిన అవకాశం అన్నారు. ప్రిన్సిపాల్ గీతా ప్రవీణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలను అందరిని ఆకట్టుకున్నాయి.

ఇంజనీర్లు దేశ ప్రగతికి పాటుపడాలి : రఘురామకృష్ణంరాజు

విశాలాంధ్ర -భీమవరం: సివిల్ ఇంజనీర్లు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, నూతన టెక్నాలజీని ఉపయోగించి దేశ నవనిర్మాణ ప్రగతికి కృషి చేయాలని ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, ఉండి ఎమ్మెల్యే కనుమూరి రఘురామకృష్ణంరాజు కోరారు. భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ టెక్నికల్ టెక్స్టైల్ మిషన్ (ఎన్ టి టి యం), మినిస్ట్రీ ఆఫ్ టెక్స్టైల్స్ , సి ఎస్ ఐ ఆర్– సి ఆర్ ఆర్ ఐ (సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇనిస్టూట్) స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమంలో భాగంగా" ది అప్లికేషన్ ఆఫ్ జియో సింథటిక్ ఇన్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్స్"అనే అంశంపై కేంద్ర ప్రభుత్వ సంస్థల ఆధ్వర్యంలో ఐదు రోజులపాటు ఈనెల 18 నుంచి 22 వరకు జరిగిన శిక్షణ శనివారం ముగిసింది. ఈ సందర్భంగా ఆర్ అండ్ డి డీన్ డాక్టర్ పి. వంశీ నాగరాజు అధ్యక్షతన జరిగిన ముగింపు కార్యక్రమంలో డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ దేశంలో ప్రతిష్టాకరమైన శిక్షణ కార్యక్రమాన్ని ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేయటం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. గత 45 సంవత్సరాలుగా ఎంతో ప్రగతి సాధించిన ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ స్థాయికి ఎదిగిందని, దీనిని యూనివర్సిటీగా అభివృద్ధి చేయాలని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్

ఎస్ఆర్కె నిశాంత్ వర్మ కు సూచించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో న్యూఢిల్లీ నుండి వచ్చిన సి ఎస్ ఐ ఆర్, సి ఆర్ ఆర్ ఐ చీఫ్ సైంటిస్ట్ అండ్ ప్రాజెక్టు లీడర్ డాక్టర్ పి ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ జియో సింథటిక్స్ రోడ్ల నిర్మాణంలో టెక్నికల్ టెక్స్టైల్ వంటి వాటిని ఉపయోగించటం వలన మంచి ఫలితాలు వస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ సాగి రామకృష్ణ, నిషాంత్ వర్మ, కళాశాల డైరెక్టర్, డాక్టర్ ఎం జగపతి రాజు, ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణంరాజు, సివిల్ ఇంజనీరింగ్ హెడ్ డాక్టర్ జి శ్రీ బాల, సీఎస్ఐఆర్ -సి ఆర్ ఆర్ ఐ ప్రిన్సిపల్ సైంటిస్ట్ అండ్ కోఆర్డినేటర్ డాక్టర్ భరత్ ,డాక్టర్ కైత రవీందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శిక్షణ పూర్తి చేసుకున్న సివిల్ ఇంజనీర్లకు డిప్యూటీ స్పీకర్ కనుమూరు రఘురామకృష్ణం రాజు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందించారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడులు : ఎమ్మెల్యే

విశాలాంధ్ర -కొవ్వూరు : రాష్ట్రంలో రైతులకు అధిక దిగుబడులను సాధించేలా సాంకేతిక సహకారాన్ని అందిస్తూ, వారి ఆర్థిక అభివృద్ధికి సహకరిస్తున్నామని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం స్థానిక డాక్టర్ వైయస్సార్ హెచ్ యు ఉద్యాన పరిశోధన స్థానంలో కిసాన్ మేళా కార్యక్రమంలో శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, ఉద్యాన పరిశోధన స్థానం వైస్ ఛాన్స్ లర్, డాక్టర్ కే గోపాల్ ముందుగా వ్యవసాయ ప్రదర్శన కేంద్రాలను ప్రారంభించి, జ్యోతి ప్రజ్వలన చేసి కిసాన్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులను ప్రోత్సహించి అధిక దిగుబడులను, అదనపు ఆదాయం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని, ఆమేరకు మరిన్ని ఆవిష్కరణ లకు నాంది పలకాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడు కోవడం కోసం ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తూ, లాభసాటిగా ఉండేలా దృష్టి పెడుతున్నట్లు పేర్కొన్నారు. రైతులకు మరింత ఉపయోగకరంగా ఉండే విధంగా, సంబంధిత శాస్త్రవేత్తలు, అధికారుల ద్వారా రైతులకు అవగాహన కనిపిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సర్ కే గోపాల్, మాట్లాడుతూ డా. వై.యస్.ఆర్. ఉద్యాన విశ్వ విద్యాలయము పరిధిలో గల ఉద్యాన

పరిశోధన స్థానము, కొవ్వూరు గత 6 దశాబ్దాలుగా అరటిలో గణనీయమైన పరిశోధనలు చేసి సాంకేతిక పరిజ్ఞా నాన్ని రైతులకు అందించడం లో విశేష కృషి చేసి మన రాష్ట్రంలో అరటి ఉత్పత్తి పెరగ దానికి దోహద పడిందన్నారు. ఈ పరిశోధనా స్థానం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందన్నారు. ఈ పరిశోధనా స్థానం ద్వారా ఇప్పటి వరకు 13 లక్షల పై చిలుకు టిష్యూకల్చర్ అరటి మొక్కలను రైతులకు సరఫరా చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన పరిశోధన స్థానం డైరెక్టర్ ఆఫ్ ఎక్స్ టెన్షన్ బి. గోవింద రాజులు, ఉద్యానవన పరిశోధన స్థానం కొవ్వూరు ప్రిన్సిపల్ సైంటిస్ట్, పి. లలితా కామేశ్వరి, ప్రిన్సిపల్ సైంటిస్ట్ డి . వెంకట స్వామి, సైంటిస్ట్, ఏ. స్నేహలత రాణి, త్రిసభ్య కమిటీ సభ్యులు, జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, ఎంపీపీ, కాకర్ల సత్య నారాయణ, జడ్పీటిసి, బి. వెంక టలక్ష్మి, మద్ది పాటి శివరామ కృష్ణ, సాయిన రామకృష్ణ, సూరపనేని చిన్ని పాల్గొన్నారు.